టీ॥ యోగకారకాః-శుభయోగమునిచ్చు గ్రహములు, క్వచిత్ కొన్నిచోట్లలో, యోగకారిణః - శుభయోగము చేయు, స్వవియుక్తస్య- తనతోడ చేరకనుండు గ్రహముయొక్క, దశాయాం - దశయందు, స్వస్వభుక్తిషు - తమతమఅంతర్దశలయందు, శుభమిచ్ఛంతి శుభములనిచ్చుటకు ఇచ్ఛించెదరు॥ తా॥ శుభకారకగ్రహము తనఫలమును శుభకారకగ్రహముయొక్క భుక్తిలో ఇచ్చునట్లే కొన్నిచోట్లు తనతోడచేరకనుండుగ్రహముయొక్క దశయందు తనభుక్తివచ్చినప్పుడును ఇచ్చుటకలదు. ౩[illegible]

శ్లో॥ తమోగ్రహౌ శుభారూఢా వసంబంధాచ్చ కేనచిత్।
అంతర్దశాసు రూపేణ భవేతాం యోగకారకౌ॥ ౩౬

టీ॥ శుభారూఢౌ తమోగ్రహౌ - శుభస్థానములను పొందిన రాహుకేతువులు, కేనచిద సంభవాత్ - ఎవనితోడనూ చేరక నుండుటచేత అంతర్దశాసురూపేణ - భుక్తులకనుసారముగా, యోగకారకౌ భవేతాం - శుభయోగమును జేయువారగుచున్నారు॥ తా॥ శుభస్థానములయందుండు రాహుకేతువులు, ఇతరులతోడ చేరకనుంటే భుక్తికాలములయందు సుఖమునిచ్చుచున్నారు. ౩౬

శ్లో॥ పాపాయదిదశానాథాశ్శుభానాంతదసంయుజాం।
భుక్తయఃపాపఫలదాస్తత్సంయుక్శుభభుక్తయః॥ ౩౭
భవంతిమిశ్రఫలదాభుక్తయోయోగకారిణాం।
అత్యంతపాపఫలదాభవంతితదసంయుజాం॥ ౩౮

టీ॥ దశానాథాఃపాపాయది-దశాపతులుకష్టకారులై యుంటే, తదసంయుజాం శుభానాం-వారితోడచేరనట్టిశుభగ్రహముల, భుక్తయః పాపఫలదాః - భుక్తులు పాపమునిచ్చును, తత్సంయుక్శుభభుక్తయః-వారితోడచేరిన శుభగ్రహభుక్తులు, మిశ్రఫలదాభవంతి- కష్టసుఖములనుచేర్చియిచ్చును, తదసంయుజాం - పాపదశాధిపతులతోడ చేరకనుండు, అయోగకారిణాం యోగకారకులుకానిగ్రహముల, భుక్తయః-అంతర్దశలు, అత్యంతపాపఫలదాః-బహుకష్టమునిచ్చును॥ తా॥ దశాధిపతి పాపియైయుంటే వానిసంబంధములేని శుభగ్రహముయొక్క-భుక్తియందుసుఖదుఃఖములు మిశ్రంబులైయుండు. దశాభుక్తిపతులిరువురును పాపులై చేరియుంటే భుక్తిఫలము చాలాకష్టమగుచున్నది. పాపదశయందుశుభాశుభభుక్తిఫలములను ఇటువింగడించికొనవలయును. ౩౮

శ్లో॥ సత్యపిస్వేనసంబంధే నహంతి శుభభుక్తిషు।
హంత్యసత్యపిసంబంధేమారకః పాపభుక్తిషు॥ ౩౯

టీ॥ మారకః-మరణదశాధిపతి, స్వేనసంబంధేసత్యపి- తనతోడ చేరియుండినను, శుభభుక్తిషునహంతి - శుభగ్రహముయొక్క భుక్తి

యందుమరణమునిచ్చుటలేదు, సంబంధాఅసత్యపి- తనసంబంధములేక పోయినను, పాపగ్రహాభుక్తిషుహంతి - పాపగ్రహాముల అంతర్దశల యందుచంపుచున్నాడు॥ తా॥ మారకదశయందు ఎప్పుడుమరణమగు చున్నదనగాశుభభుక్తియందులేదు. పాపభుక్తియందుకలుగును. భుక్తి నాథునకుదశాధిపతిసంబంధము ప్రయోజకముకాదు.   ౩౯

శ్లో॥ పరస్పరదశాయాంచస్వభుక్తౌసౌరిభార్గవౌ।
ప్రదిశేతాంవ్యత్యయేనవిశేషేణశుభాశుభం॥ ౪౦

టీ॥ సౌరిభార్గవౌ- శనిశుక్రులు, పరస్పరదశాయాం - వానిదశ యందువీడు వీనిదశయందువాడు, స్వభుక్తౌ - తమఅంతర్దశయందు, వ్యత్యయేన- వినిమయముచేత, శుభాశుభం- సుఖదుఃఖమును, విశేషేణ ప్రదిశేతాం- అధికముగానిచ్చెదరు॥ తా॥ శనిదశాశుక్రభుక్తియందు శనిఫలమును, శుక్రదశాశనిభుక్తియందు శుక్రఫలమును, విశేషముగా నడచును.   ౪౦

శ్లో॥ ప్రతిలగ్నంసమాలక్ష్య పూర్వోద్దిష్టావిరోధతః।
తత్తద్గ్రహస్వరూపాణిక్రమేణైవవివృణ్మహే॥ ౪౧

టీ॥ ప్రతిలగ్నం - అన్నిలగ్నములయందును, తత్తద్గ్రహస్వరూపాణి - ఆయాగ్రహములయోగ్యతను, సమాలక్ష్య- పర్యాలోచించి, పూర్వోద్దిష్టావిరోధతఏవ-పైనచెప్పినదానికివిరోధములేనట్లే, క్రమేణ వివృణ్మహే-క్రమముగావివరించుచున్నాము॥ తా॥ ఇటువంటిఇటువంటి లగ్నములనకు ఈయాగ్రహములేశుభులనియు ఈయాగ్రహములే పాపులనియు ఈశాస్త్రప్రకారముగా చూపించుచున్నాము.   ౪౧

మేషలగ్నమునకు.

శ్లో॥ మందసౌమ్యసితాఃపాపాశ్శుభౌగురుదివాకరౌ।
నశుభంయోగమాత్రేణప్రభవేచ్ఛనిజీవయోః॥ ౪౨
పరంతు శేషజీవస్య పాపిత్వమపిసిధ్యతి।
కవిస్సాక్షాన్నిహంతాస్యాన్మారకత్వేనలక్షితః॥ ౪౩

మందాదయోపి హంతారో భవేయుః పాపినో గ్రహాః।
శుభాశుభఫలాన్యేవం జ్ఞాతవ్యాని క్రియాభువః॥ ౪౪

టీ॥ మందసౌమ్యసితాః పాపాః- శనిబుధశుక్రులు పాపులు, గురుదివాకరౌ శుభౌ - గురుసూర్యులు శుభులు, శనిజీవయోర్యోగమాత్రేణ శుభం నప్రభవేత్ - శనిగురువుల సంబంధమాత్రముచేత శుభము గాబాలదు, పరంతు శుభుడయ్యును, తేన-శనిచేరినందున, పాపిత్వము జీవస్య సిద్ధ్యతి- గురువుకు పాపత్వమువచ్చును, మారకత్వేన లక్షితః- ద్వితీయసప్తమాధిపకిడైన, కవిః శుక్రుడు, సాక్షాత్-తనదశాభుక్తులయందే, హంతా న స్యాత్-చంపువాడవ్వడిలేదు, క్రియాభువః ఫలాని- మేషలగ్నజాతకుని శుభాశుభములు, ఏవం జ్ఞాతవ్యాని-ఇట్లు తెలియదగినవి॥ తా॥ మేషమునకు శని బుధశుక్రులు కష్టమునిచ్చెదరు. గురుసూర్యులు సుఖము నిచ్చెదరు. అంగారకుండు సముడు. గురుడు శుభుడయ్యు శనిసంబంధము కలిగితే శుభము నివ్వడు. మరియు పాపియగుచున్నాడు. శుక్రుడు మారకుడైనను స్వదశాభుక్తియందు మరణము నివ్వడు. మరియొక మారకుని కాలము రావలెను. ౪౪

వృషభమునకు.

శ్లో॥ జీవశుక్రేందవః పాపాః శుభౌ శనిదివాకరౌ।
రాజయోగకరస్సాక్షాదేక ఏవాంశుమత్సుతః॥ ౪౫
జీవాదయో గ్రహాః పాపాః ఘ్నంతి మారకలక్షణాః।
బుధైస్తత్తత్ఫలాన్యేవం జ్ఞేయాని వృషజన్మనః॥ ౪౬

టీ॥ వృషజన్మనః-వృషభలగ్నజాతకునికి, జీవశుక్రేందవః పాపాః- గురుశుక్రచంద్రులు పాపులు, శనిదివాకరౌ శుభౌ - శనిసూర్యులు శుభకరులు, అంశుమత్సుత ఏక ఏవ- శని యొకడే, సాక్షాద్రాజయోగకరః- స్వతంత్రముగా రాజయోగము చేయును, జీవాదయః పాపగ్రహాః- పాపులైన గురుశుక్రచంద్రులు, మారకలక్షణాశ్చేత్-ద్వితీయసప్తమములయందుండినను, ద్వితీయసప్తమాధిపతులతో డచేరినను, ఘ్నంతి - చంపుదన్నారు, కుజుడు సముడు. ౪౬

మిథునమునకు.

శ్లో॥ భౌమజీవారుణాః పాపా ఏక ఏవ శుభః కవిః।
శనైశ్చరేణ జీవస్య యోగో మేషభువో యథా॥ ౪౬

టీ॥ భౌమజీవారుణాః పాపాః- కుజగురుసూర్యులు పాపులు, కవి రేక ఏవ శుభః- శుక్రుం డొకడే మంచివాడు, శనైశ్చరేణ జీవస్య యోగః- శనితోడ గురువు చేరుట, మేషభువో యథా- మేషలగ్నజాతకునివలెనే (మంచిదికాదు) ౪౭

వృద్ధపరాశరీయమతమునందు మిథునమునకు.

శ్లో॥ కుజభాన్వింద వః పాపా ఏక ఏవ శుభః కవిః।
రాజయోగకరౌ శుక్రసోమపుత్రౌ శుభాన్వితౌ॥ ౪౮
శనేః జీవసమాయోగాత్ఫలం మేషభువో యథా।
విధుస్స్యాత్తన్న హంతా స్యాన్మారకత్వేన లక్షితః॥ ౪౯
భౌమాదయో నిహంతారో భవేయుః పాపినో గ్రహాః।
శుభాశుభఫలం జ్ఞేయం మిథునాయుగజన్మనః॥ ౫౦

టీ॥ కుజభాన్వింద వః పాపాః- కుజరవిచంద్రులు పాపులు, కవి రేక ఏవ శుభః- శుక్రుడొకడే శుభుండు, శుభాన్వితౌ- శుభస్థానమును చేరిన, శుక్రసోమపుత్రౌ- శుక్రబుధులు, రాజయోగకరౌ- రాజయోగము నిచ్చెదరు, జీవసమాయోగాత్- గురువుతోడ చేరుటచేత, శనియును, మేషభువో యథా- మేషలగ్నజాతకుని కెట్లో అట్లు చెడ్డవాడగును, (ధర్మకర్మాధిపతియోగము వ్యర్థమైపోవును) ౫౧

కర్కాటకలగ్నమునకు.

శ్లో॥ శుక్రమందబుధాః పాపాశ్శుభాధిపతిభూమిజౌ।
రాజయోగకరస్స్యాత్తు దేక ఏవ ధరాసుతః॥ ౫౨
భవేత్తాం రాజయోగస్య కారకౌ గురుభూమిజౌ।
రవిస్స్యాత్తన్న హంతా స్యాన్మారకత్వేన లక్షితః॥ ౫౩
శుక్రాదయో నిహంతారో భవేయుః పాపినో గ్రహాః।
కులీరసంభవ[illegible]సూరిభిః॥ ౫౪

శ్రీరస్తు.

శ్రీ గురుభ్యో నమః.

అథ సత్తాన్వయగోపాలరత్నాకరః.

శ్రీమద్విష్ణుపదారవిందయుగళం ధ్యాత్వా సదా హృద్గతం।
సంసారార్ణవ తారనైక తరణిం పాపాంధకారారవిం।
తన్నామ్నాం వరరత్నమాలమంత్రజపతో మాలాం చ బధ్వా గళే।
జ్యోతిశ్శాస్త్రవిదాం ముదే వ్యక్తకథనే గోపాలరత్నాకరం॥ ౧
అత్ర లగ్నాదిభావానాం ద్వాదశానాం శుభాశుభం। ఫల
శాస్త్రానుసారేణ సంక్షిప్తార్థం వివిచ్యతే॥ ౨

అథ తనుభావఫలాని.

శ్లో॥ సౌమ్యస్స్వామియుతేక్షితం శుభకరం తద్భావసౌఖ్యప్రదం।
ద్వాదశరంధ్రినాథసహితం క్రూరైశ్చ నష్టప్రదం॥ నీచే వారి పురం
ప్రసదనే ష్వస్తంగతో వా యదా। దౌర్బల్యం త్వథ చోచ్చమిత్రగృ
హగో బలం ప్రాప్నుయాత్॥ తా॥ శుభగ్రహముల చేతను భావాధి
పతిచేతను చూడబడినా కూడియున్నను ఆభావమునకు శుభమునిచ్చును.
ఆ భావమునందు వానికి ౬-౧౨-౮ భావముల అధిపతులుండినను క్రూరగ్ర
హముండినను భావఫలము నష్టమగును. నీచక్షేత్రమునను భావమునకు
౬-ము వ్యయములయందును గ్రహము వుండినను అస్తంగతుండైనను
దుర్బలుడగును. ఉచ్చమిత్రక్షేత్రములందుగల గ్రహము బలిష్ఠుడగును. ౩

శ్లో॥ లగ్నే వా వి భావ సౌమ్యైశ్చ దైర్యేక్షితే వాపీక్షితే. జాతస్స్యాం
వా త్రికేవ శని రాహుభ్యాం చ కృష్ణాంగకః। తైక్ష్ణైశ్చ శైశ్చ రైస
రుధిర శ్యామాంగకో జాయతే। శ్లేష్మాశుక్రగురూ నిశాకర శశి
స్త్రపి త్రైంవరే॥ తా॥ లగ్నము రవిచంద్రకుజబుధగురు శుక్రులతో

కూడినా చూడబడినను జాతుడు సుందరదేహుడగును. శని
చూచినను చేరినను కృష్ణగాత్రుడగును. సుందరకృష్ణమిశ్ర గ్ర
చూచినను కూడినను శ్యామలసుందరాంగకుడగును. గురుశుక్రుల
బును శనిచంద్రులతో వాతంబును అన్యగ్రహములతో పిత్తంబును
దేహప్రకృతిగా నెరుంగవలయును.

శ్లో॥ ఛాయాపుత్రగురూ చ సత్వగుణకో భౌమోర్కగౌ
కేతుర్జ్ఞానబలో న్యఖేచరయుతో దృష్టాభవేద్రాజసః। స్థూల
చంద్రకాయుటిరవిజ్ఞాద్యైస్సుమధ్యాంగకః। శ్చాన్యైరల్పతనుర్భ
వశ్చాల్లగ్నస్య సంయోగతః॥ తా॥ శనిగురువులలో నెవరైనను
దుండినా చూచినా జాతకుండు సాత్వికుడగును. అట్లు కుజ రావ
తామసుడగును. కేతువుచే జ్ఞానబలముకలవాడగును. ఇతర
లచే రాజసుండగును. శనిచంద్రులతో లగ్నము కూడినా చూ
జాతకుడు స్థూలాంగుడగును. అట్లు అర్క సౌమ్య గురువులచే
దేహుడగును. ఇతర గ్రహములచే కృశాంగుడగును.

శ్లో॥ లగ్నేశే యది కేంద్రకోణసహితే మిత్రాలయే స్వోచ్చగే
కీర్తియుతో జకర్కి-వృషకీ చేష్యస్వఖేలగ్నగే॥ జీవశ్చేద్యది సం
కురుతే చారామసంస్థాపనం। దేవాగారతటాకశిల్పరచనాం పూ
భూమితలే॥ తా॥ లగ్నాధిపతి కేంద్రత్రికోణములయందు కాని
మిత్రక్షేత్రములయందు కాని ఉండెనేని జాతకుడు యశోవంతు
గురుండు మేషకర్కాటవృశ్చికమకరములయందు గాని లగ్నస్థా
యందు గాని ఉండెనేని జాతకుడు దేవళమును చెరువును కట్టించును
పూజ్యుండును అగును.

శ్లో॥ లగ్నేశ్వరేణాపి యుతే చ సౌమ్యే సౌమ్యైరథవా పశ్యే
భావం। కేంద్రత్రికోణోచ్చగతే తదీశే శరీరసౌఖ్యం లభతే॥
తా॥ లగ్నాధిపతి శుభగ్రహయుక్తుడైనను శుభగ్రహాలగ్న
నను లగ్నేశుడు కేంద్రత్రికోణోచ్చస్థానములయందుండినను
దేహసౌఖ్యమును పొందును.

శ్లో॥ క్రూరాలయే రిపుగృహేశ్వరవాసిని చేత్క్రూరేక్షితే సుతయుతే రంధ్రసంస్థే। షష్ఠాంగతే తనుపతౌ తను గేహకే వా శుభాలసంభవదే దేహసౌఖ్యం॥ తా॥ లగ్నాధిపతి క్రూరరాశిని దశ గ్రహ క్రూరగ్రహయుతుడైనను క్రూరవీక్షితుడైనను షష్ఠాష్టమ స్థానములయందుండినను లగ్నమున క్రూరగ్రహముండినను జాతకునికి దేహసౌఖ్యము లేదు. ౯

శ్లో॥ నపుంసకాకారసు తేకుజస్థానే క్షేత్రగ్రహ దాసు తేషు కోణే। తి చేచ్ఛ్యాస్త్రవిరోధ దంతి నపుంసకం జాతకమల్పవీర్యం॥ తా॥ శని కేతువులు సప్తమపంచమ ద్వితీయములలో నుండినను వాటిని చూచి పుట్టిన శిశు నపుంసకమగును. అనగా వీర్యహీనమనుట.

శ్లో॥ లగ్నస్థితే త్వార్కిణి దుర్బలాంగో నవాతరుక్స్యాన్య ఽథవా కుజేక్షితా శస్త్రకృతవ్రణశ్చ పూతాశనసస్ఫోటక మేహరోగవాన్॥ లగ్నమున శనియుండి శనియు చూచినను జాతకుడు వాతరోగి దుర్బలుండును స్త్రీలోలుండును అగును. కుజుండు లగ్నగతుడైనను చూచినను జాతకుడు ఆయుధవ్రణస్ఫోటకాగ్నిభీతుండును మేహరోగి యగును. ౧౦

శ్లో॥ శనిక్షేత్రేకాంగే లగ్నశనౌ తత్రైవ సంస్థితే। యుక్తే వా కుజరాహుభ్యాం జాతః పంగుర్భవేద్ధ్రువం॥ తా॥ లగ్నమున శనిక్షేత్రమై శనియుండి కుజునితో గాని రాహువుతో గాని కూడియున్న జాతకుడు కుంటివాడగును. ౧౧

శ్లో॥ సుఖారిరంధ్రవ్యయభేషు క్రూర చిత్తం దారిద్ర్యభౌమాయుద యుతాస్స్యుః పాపేక్షితా వా రిపువీక్షితా వా జాతస్తు బాధిర్యముపైతి నరః॥ తా॥ ౪-౬-౮-౧౨ ఈ భావములలో నైరృతిన సూర్యాదిం గారకులు చేరియుండి పాపులచేగాని శత్రుగ్రహములచే గాని చూడబడి రేని జాతకుడు చెవిటివాడగును. ౧౨

శ్లో॥ భూసుతోర్కిరవిశ్చంద్ర ఏతే పంచమసంస్థితాః। శుభదృగ్యోగ త్వే పికరణఘ్రాణవినాశకాః॥ తా॥ కుజశనిరవిచంద్రులు, పంచమమున

కూడియుండిరేని శుభగ్రహయోగములు కలిగినను ముక్కు-చెవులను నాశపరిచెదరు. ౧౩

శ్లో॥ ఆయుస్స్థానగతే భౌమే శన్యర్కఫణిసంయుతే। నాసికాచ్ఛేదనం ప్రోక్తమితి కేరళనిర్ణయః॥ తా॥ అష్టమంబున కుజశనిరాహువులు చేరియుండిరేని జాతకుని నాసికాభంగము కలుగునని కేరళమతము. ౧౪

శ్లో॥ ఆయుఃస్థానగతే భౌమే భానుజేనయుతేక్షితే। శిరశ్ఛేదనయోగో వారణే వా మరణం భవేత్॥ తా॥ అష్టమమందు కుజుడుండి శనిచేత చూడబడినను కూడినను, జాతకుడు కలహమున శిరశ్ఛేదనమునొందును. ౧౫

శ్లో॥ శనిక్షేత్రగతే రాహౌ సింహగే రవినందనే। తాన్యేవ జన్మలగ్నాని యది శీర్షం గతే హతం॥ తా॥ సింహమకరకుంభములు జన్మలగ్నములై మకరకుంభములయందు రాహువును సింహమున శనియును ఉండిరేని యుద్ధమున తలకొట్టబడును. ౧౬

శ్లో॥ సప్తమేచాష్టమేవాపి శనిజీవసమన్వితౌ। రక్తకాసౌరవిస్తత్ర క్షయరోగో నసంశయః॥ తా॥ సప్తమమున గాని అష్టమమున గాని శనిగురువులు చేరియుండిన రక్తకాసరోగము వచ్చును, వారితో సూర్యుడు కూడిన క్షయరోగము కలుగును. ౧౭

శ్లో॥ లగ్నాధిపే లగ్నగతే చతుర్థే ధర్మాధిపే ధర్మగతే థవాపి। సురార్యదైత్యార్యయుతేక్షితే చ సౌభాగ్యయుక్తస్సతతం హి జాతః॥ తా॥ లగ్నాధిపతి లగ్నచతుర్థములయం దెచ్చటనైనను నవమాధిపతి నవమలగ్నములయం దెచ్చటనైనను గురుశుక్రులచే చూడబడికాని చేరికానియుండిన జాతకుడెల్లప్పుడు సుభాగ్యవంతుడగును. ౧౮

శ్లో॥ లగ్నస్థితే రవా[illegible]శ్శిరోల్పం చోన్నతా తనుః। భవేయుర్దశనా దీర్ఘా జాతస్య తురగాద్భయం॥ తా॥ లగ్నమున రవిరాహువులుండిరేని జాతకునికి తలచిన్నది, శరీరము నిడుపు, పండ్లు పొడుగు, అశ్వగండము గలుగును. ౧౯

శ్లో॥ తృతీయాధిపతౌ సౌమ్యే కుజమందయుతేక్షితే। లగ్నసంస్థేతు జాతస్య మూత్రద్వారద్వయం భవేత్॥ తా॥ బుధుడు తృతీయాధిపతియై

కుజశనులతోగూడిలగ్నమందుండిన జాతకునికిమూత్రద్వారములు రెండుగా నేర్పడును. ఈయోగము మేషకర్కటలగ్నములకుమాత్రమే సంభవింపతగినది. ౧౦

శ్లో॥ కుటుంబపేగీష్పతినాచయుక్తే చంద్రేణయుక్తే ష్యథవాత్రితీయగే। షష్టాష్టమద్వాదశసించగేచజాతిస్తుమూకోభవితానసంశయః॥ ద్వితీయాధిపతిగురువుతోగానిచంద్రునితోగానికూడి ౩-౬-౮-౧౨ భావములయందునీచుడై యుండిన జాతకుడు మూగవాడగును. ౧౧

శ్లో॥ షష్ఠేశస్సప్తమేశోవావ్యయాధీశసమన్వితః। జాతస్యశనినాదృష్టోమూత్రకృఛ్రాంతనోతిహి॥ తా॥ షష్ఠాధిపతిగాని సప్తమాధిపతిగానివ్యయాధిపతితోకూడిశనిచేతచూడబడె నేనిమూత్రకృఛ్రము. ౧౨

శ్లో॥ కుజార్కిఫణినష్షష్ఠేగురురాహూచలగ్నగౌ। కుర్యుజాతస్యాండరోగంస్వకాలేనాత్రసంశయః॥ తా॥షష్ఠమునశనికుజరాహువులథవాలగ్నమునగురురాహువులును చేరియుండిన జాతకునికివారిదశాభుక్తికాలంబున అండరోగముసంభవించును. ౧౩

శ్లో॥ కుజరాహుద్వయంలగ్నెజాతఃకుబ్జోభవేన్నరః। కుజార్కిఫణినఃత్రిస్థాఅండరోగకరాస్మృతాః॥ తా॥ కుజరాహువు లిద్దరును లగ్నమందున్నజాతకుడుపొట్టివాడగును. శనికుజరాహువులుమూడింటనున్నజాతకునికండరోగమువచ్చును. ౧౪

శ్లో॥ తృతీయాధిపలగ్నేశావేకరాశిగతౌయది। రాహుదృగ్యోగమాత్రేణ భవితాయమళోదయః॥ తా॥ లగ్నతృతీయాధిపతులొకరాశియందుండి రాహుయుక్తులైన కవలజాతకమునగా జంటిశిశువులు పుట్టెదరనుట. ౧౫

శ్లో॥ లగ్నేఫణీతదీశస్తుమానేపాపయుతోయది। చత్వారఃకుత్రచిద్యుక్తాస్త్రిత్రాగర్భప్రసూతయః। తా॥రాహువులగ్నగతుడైలగ్నాధిపతి దశమమందు పాపగ్రహ యుతుడై తక్కిన ఏరాశియందైనను నాలుగుగ్రహములుచేరియుండినేని ఒకగర్భమున ౨-౩ శిశువులుబుట్టెదరనట.

శ్లో॥ రాహుణా కేతునా వాపి యుతస్సూర్యోష్టమే యతః। జాతస్యావమతిం కుర్యాచ్ఛిరోముండనమేవ వా॥ తా॥ సూర్యుడు రాహువుతో గాని కేతువుతోడ గాని అష్టమమందుండెనేని జాతకునికి తలగొరిగింపబడి అవమానమగును. ౨౭

శ్లో॥ దేహేశౌ చంద్రసౌమ్యౌ చేత్ ఫణినా కేతునా యుతౌ। ఛాయానందనసందృష్టౌ శ్వేతకుష్ఠప్రదౌ స్మృతౌ॥ తా॥ చంద్రుడు గాని బుధుడు గాని లగ్నాధిపతియై రాహు కేతుయుక్తుడై శనిచేత చూడబడిన జాతకునికి (తెల్లని) అనగా శ్వేతకుష్ఠరోగము సంభవించును. మిథునకర్కాటక కన్యాలగ్నములకు ఈయోగము కలుగవచ్చును. ౨౮

శ్లో॥ లగ్నేశేన కుజస్సార్ధం కన్యామిథునసంస్థితః। సౌమ్యో లగ్నేశ్వరస్సౌమ్యదృష్టో వా శ్వాసనామయః॥ తా॥ లగ్నాధిపతితో బుధుడు గాని కుజుడు గాని కూడి కన్యామిథునములయందుండినను లగ్నాధిపతి కుజయుక్తుడై బుధునిచేత చూడబడినను జాతకునికి శ్వాసరోగము కలుగును. ౨౯

శ్లో॥ లగ్నేశే కేంద్రకోణస్థే స్వోచ్చమిత్రస్థితేపి వా। గురుశుక్రేక్షితే యుతే దేహసౌభాగ్యయోగవాన్॥ తా॥ లగ్నాధిపతి కేంద్రత్రికోణములయందు గాని ఉచ్చమిత్రస్వక్షేత్రములయందు గాని గురుశుక్రులతో చూడబడియుండిన జాతకుడు దేహసౌభాగ్యయోగము గలవాడగును. ౩౦

ఇతి శ్రీమద్గోపాలదైవజ్ఞవిరచితే గోపాలరత్నాకరే తనుభావః.

అథ ధనభావః.

శ్లో॥ నేత్రేశస్తనునాయకేన సహితశ్చంద్రాన్వితో దుఃస్థలే। నేత్రేశస్తనునాయకేన సహితో వామాక్షిహా దుఃస్థలే॥ లగ్నేశేన ధనేశ్వరేణ నియుతే జాత్యంధకో దుఃస్థలే, రన్ధ్రే భానుసుతో క్షితేః నిగదితో వామాక్షిహా భూసుతః॥ తా॥ లగ్నద్వితీయాధిపతులిద్దరును చంద్రసహితులై షష్ఠాష్టమ ద్వాదశములయందున్న కన్నులుబోవును. లగ్నద్వితీయాధిపతులు చంద్రునితో చేరక దుష్టస్థానములయందుండిరేని యెడమకన్ను గ్రుడ్డియగును. వానికి శనిసంబంధము గలిగిన జాతుండు పుట్టుగ్రుడ్డియగును.

శని ద్వాదశమందున్న కుడికన్నుకును కుజుడు ద్వాదశమందున్న నెడమ కన్నుకును హానికలుగును. ౧

శ్లో॥ చంద్రే భాస్కరసంయుతే త్రికభవే లగ్నేథవా సప్తమే శన్యంగారకవీక్షితే తు పురుషో నేత్రేణహీనో భవేత్। సౌమ్యక్రూరనిరీక్షితేర్కశశినో స్స్యాద్బుద్బుదాక్షో నరో। చంద్రేవా తనునేత్రగే ధవళదృగ్భానౌ తు రక్తాంతదృక్॥ తా॥ రవిచంద్రులు చేరి లగ్నద్వితీయసప్తమములయందుండి కుజశనులచే చూడబడిన జాతకునికి కన్నులుబోవును. అట్టి రవిచంద్రులకు శుభపాపోభయగ్రహదృష్టి గలిగెనేని బుద్బుదనేత్రుండగును. గురుచంద్రులు లగ్నధనములయందున్న తెల్లని మంచికన్నులుగలుగును. అట్లు సూర్యుడున్న కంటికొనలయందు రక్తరేఖలుండును. ౨

శ్లో॥ ధనేశే చంద్రసంయుక్తే నిశాంధవశేన్నరః। రవినాసంయుతే భూయాద్విశాలారుణలోచనః॥ తా॥ ద్వితీయాధిపతి చంద్రునితో చేరితే నిడుపైన తెల్లని కన్నులును, సూర్యయుక్తుండయ్యెనేని వెడల్పైన యెఱ్ఱని కన్నులును గలిగియుండు. ౩

శ్లో॥ రిష్ఫే పాపఖగత్రయం ధనగతే మందే విలగ్నపే। ధనస్వత్వారిక్రణి భానుజే రిపుఖగైర్యుక్తే సవావీక్షితే। నక్రస్థే స్వథభాస్కరే రిపుయుతే చంద్రేణయుక్తేక్షితే। జాతోంధో భవితేన్నిశ్చితమిదం యోగత్రయం శాస్త్రతః॥ తా॥ వ్యయమున మువ్వురు పాపగ్రహంబులును, ద్వితీయమున శనియును, లగ్నాధిపతి షష్ఠమందున్నను నన్న అంధయోగమగును. శనికర్కాటకమున శత్రుగ్రహయుక్తుడై శత్రువీక్షితుండైనను అంధయోగము. సూర్యుండు మకరంబున చంద్రునితో చేరి శత్రువీక్షితుండైనను అంధయోగము. ఈమూడు యోగములయందు బుట్టినవారికి గ్రుడ్డితనము కలుగుననుట శాస్త్రసమ్మతము. ౪

శ్లో॥ కోణే విలగ్నే ఫణి పేఫకర్మపే షష్ఠే పిరిష్ఫేప్యథవా పినీచే। లాభేశ్వరే రంధ్రిగతే చ శత్రుభే। నీచేధనం చౌర్య కృతం లభేన్నరః॥ తా॥ ౧-౫-౯ లో రాహువుండినను। దశమాధిపతి ౬-౧౨ లో నీచుడై

నను। లాభాధిపతి శత్రుస్థానమైన౮ లో నీచుడైనను।దొంగతనముచేత ధనమబ్బును. ౫

శ్లో॥ సత్రేశేస్వగృహేష్టమేసహభవే స్వోచ్చేత్రికోణాలయే। కేంద్రేవాయదిసంస్థితేశుభఖగైర్యుక్తేథవావీక్షితే।జాతస్సౌమ్యవిలోచనోధనయుతోవిద్యాప్రవీణస్సుఖీ। రిప్ఫేనీచగృహారిభేబలయుతేదృష్టే తుతద్వ్యత్యయః॥ తా॥ ద్వితీయాధిపతి తృతీయాష్టమములయందును స్వోచ్చత్రికోణకేంద్రములయందును శుభగ్రహయుక్తుడై శుభవీక్షితుండయ్యేనేని మంచికన్నులు ధనము విద్యసుఖము గలుగును. ద్వితీయాధిపతి షష్ఠద్వాదశములయందును శత్రునీచక్షేత్రములయందును పాపగ్రహయుక్తుడై పాపదృష్టుండైన ధనవిద్యానేత్రసౌఖ్యములు గలుగవు. ౬

శ్లో॥అనన్యయుక్తేథకుటుంబనాథే కోణోచ్చకేంద్రస్వభగేకళత్రం। ఏకంశుభంవిత్తనవేశయుక్తఖేటాంకతఃస్యాద్ధికళత్రసంఖ్యా॥ తా॥ ద్వితీయాధిపతి స్వక్షేత్ర కేంద్రత్రికోణోచ్చస్థానములయందొక్కడే బలిష్ఠుడైయుండెనేని మంచికళత్రమొక్కటేగలిగియుండును. ద్వితీయనవమాధిపతులతో నెన్నిగ్రహములు చేరియుండునో అన్నికళత్రములు గలుగును.

శ్లో॥ లగ్నేసమందేరవ్యారక్షేత్రగే పాపమధ్యగే। శత్రుభిర్వీక్షితే యుక్తేభుజభేదోభవిష్యతి॥ తా॥ మేషసింహవృశ్చికములయందు శనియుండి జన్మలగ్నమైదానికిరుగెలంకుల పాపగ్రహకర్తరీదోషముగలిగి శత్రుగ్రహములతో కూడిగాని చూడబడిగాని యుండినయెడల జాతకుని భుజము తెగిపోవును. ౭

శ్లో॥ ధనేశ్వరేసోమయుతేచతుంగే కేంద్రేపివా రాజతపాత్రమాహుః। తత్రైవదేవాసురపూజ్యయుక్తే జాతస్సమాప్నోతి సువర్ణపాత్రం॥ తా॥ ధనాధిపతి ఉచ్చుడై కేంద్రమునందు చంద్రునితో కూడితే రజతపాత్రభోజనంబును గురుశుక్రులతో చేరితే సువర్ణపాత్రభోజనంబును కలుగజేయును. ౯

శ్లో॥ భౌమకేత్వంతరేలగ్నేకర్తర్యాంశత్రుపాపయోః। హస్తచ్ఛేదోభవేన్నౄణామితికేరళభాషితం॥ తా॥ లగ్నము కుజకేతువుల

ుదయమనుండి లగ్నాధిపతికి శత్రువులైన పాపగ్రహముల మధ్యగతమైన జాతకునికైక త్తరింపబడునని కేరళమతము. ౧౦

శ్లో॥ ద్వితీయపేస్వోచ్చసుహృత్త్రికోణ కేంద్రస్థితేభోజనమల్ప మేవ। క్రూరాలయేవా రిపుభేప్రవిష్ట నీచారిభే కేతు యుతేతిభుక్తిః॥ తా॥ ద్వితీయాధిపతి స్వోచ్చ కేంద్రత్రికోణమిత్ర క్షేత్రములయందుండె నేనిజాతకుడు మితభోజియగును. ద్వితీయాధిపతి పాప క్షేత్రశత్రుగృహ నీచ స్థానతృతీయషష్ఠములయందుండె నేనిజాతకుడతిభోజనము జేయును.

శ్లో॥ ధనస్థానేశుభయుతేశుభగ్రహనిరీక్షితే। తదీశ్వరేశుభబలే నిక్షేప్తధనలాభవాన్॥ తా॥ద్వితీయాధిపతిశుభగ్రహయుక్తుడైననుశుభ దృష్టుండైననువాడున్న రాశ్యధిపతిశుభబలాధికుండయ్యె నేనిజాతకునికి నిక్షేపధనలాభమగును. ౧౨

శ్లో॥ ద్వితీయతనలాభేశే ష్వేకోవా క్రూరవర్జితః। కేంద్ర త్రికోణగోయస్యసజాతోధనవాన్భవేత్॥ తా॥ ౧-౨-౧౧ ఈభావా ధిపతులలోనొకడైనను క్రూరసంబంధములేక కేంద్రత్రికోణములయం దున్నజాతకుడు ధనవంతుడగును. ౧౩

శ్లో॥ ద్వితీయసప్తమాధీశౌశుభ క్షేత్రేశుభాన్వితౌ। శుభగ్రహేణ సందృష్టౌద్వికళత్రేసుజీవతః॥ తా॥ ద్వితీయసప్తమాధిపతులుశుభయు క్తులై అథవాశుభదృష్టులై శుభ క్షేత్రమందున్నజాతకునికిఇద్దరుభార్యలు జీవించియుండెదరు. ౧౪

శ్లో॥ సుతనేత్రేశ్వరౌయుక్తౌరిపుక్షేత్రసమన్వితౌ। రాహుదృగ్యో గతోజాతో మ్లేచ్ఛమూలాద్ధనంలభేత్॥ తా॥ పంచమద్వితీయాధిపతులు చేరిశత్రుక్షేత్రగతులై రాహుదృగ్యోగముజెందినజాతకునికి మ్లేచ్ఛులన గాగోమాంసభక్షకులనుండి ధనముదొరుకును. ౧౫

శ్లో॥ ధనేశేబుధసంయుక్తే కేతునావీక్షితేయుతే। హేమరత్నాది లాభస్స్యాదితి కేరళికీర్తితం॥ తా॥ ధనాధిపతిబుధయుక్తుడై కేతువుతో కూడిగాని చూడబడిగాని ఉండినయెడలన బంగారురత్నములు మొదలై నవిదొరకునని కేరళమతము. ౧౬

అథభ్రాతృభావః

శ్లో॥ దుఃస్థానగా సోదరనాథభౌమౌ పాపేక్షితౌ సోదరభంగ మాహుః। లాభస్థితేవాయదిసోదరేశే భ్రాతృస్థితేక్రూరఖగేపిసంతః॥ తా॥ తృతీయాధిపతిద్వితీయషష్ఠాష్టమ ద్వాదశశత్రుక్షేత్ర నీచరాసుల యందుండెనేని భ్రాతృనాశయోగము, తృతీయాధిపతి లాభమందుండె నేనిమరియొకభ్రాతృనాశయోగము, తృతీయమున పాపగ్రహముండిన నదియొకభ్రాతృనాశయోగము.   ౧

శ్లో॥ తృతీయభావతన్నాథకుజతద్రాశిపాయది । పాపేక్షితాః పాపయుతా తస్యభ్రాతానవిద్యతే॥ తా॥ తృతీయము తృతీయాధిపతి కుజుడు కుజుడుండే రాశికధిపతి యీనలువురికిని పాపగ్రహ సంబంధము కలిగినజాతకునికి సోదరుడులేడు.   ౨

శ్లో॥ లగ్నేశ్వరేభ్రాతృపతౌబలాఢ్యే క్రూరాన్వితేభూమిజచంద్ర యోగే। మాతుస్సపత్న్యాస్తనయాభవంతిలాభాధిపేవాస్తదీశలాభే॥ తా॥ లగ్నాధిపతిగానితృతీయాధిపతిగానిబలాధికుడై పాపగ్రహముల తోకూడినా జాతకునిసవతితల్లికి బిడ్డలుకలిగెదరు. చంద్రాంగారకులు చేరియున్నను సాపత్న్మమాతృపుత్రులు గలుగుదురు. లాభాధిపతి తృతీయాధిపతికిలాభమందున్ననుసవతితల్లికి సంతానముగలుగును.   ౩

శ్లో॥ భ్రాతృస్థానాధిపేస్వోచ్చమిత్రకేంద్రత్రికోణగే। శుభేక్షితే శుభైర్యుక్తేభ్రాతృవృద్ధిముదీరయేత్॥ తా॥తృతీయాధిపతిస్వక్షేత్రమిత్రక్షేత్రోచ్చస్థానగతుడైనను కేంద్రత్రికోణములయందుండినను శుభగ్రహములతోచేరినను శుభగ్రహములచేచూడబడినను సోదరాభివృద్ధియగును.

శ్లో॥ భ్రాతృస్థానాధిపేస్వోచ్చేధర్మకర్మపదృశ్యతే। భ్రాతౄణాం భాగ్యసంపత్తిరితికేరళనిర్ణయః॥ తా॥భ్రాతృస్థానాధిపతిస్వక్షేత్రమందుగాని ఉచ్చమందుగాని శుభదృష్టుడైయుక్తుడైయుండెనేనిసోదరులకుభాగ్యముగలదు. భ్రాతృస్థానాధిపతితోకాని భ్రాతృస్థానమందు గాని ధర్మకర్మాధిపతులకుచేరిక అథవా దృగ్యోగముగలిగినను సోదరభాగ్యముగలదని కేరళశాస్త్రనిశ్చితము.

శ్లో॥ గ్రీవస్థైః ఫణిభూమిజధ్వజసితైః శూరాగ్రణీర్భ్రాతరే। చంద్రార్క్యబుధైస్తృతీయకలితైర్భీతశ్చలుబ్ధో భవేత్। దుశ్చిక్యస్థితిశాలినా రవిసుతేనాపీంద్రపూజ్యేనచ। స్యాదౌదార్యసుకీర్తిబుద్ధికలితో జాతోబలిష్ఠైః శ్రితైః॥ తా॥ తృతీయమందుండు రాహుకుజకేతుశుక్రులచేత శూరశ్రేష్ఠుండగును. చంద్రసూర్యబుధులచేత పిరికివాడును లోభియునగును. గురుశనులచేతకీర్త్యౌదార్యబుద్ధియుక్తుడగును. తృతీయమందుండుగ్రహము బలిష్ఠుడు కావలసినది. ౬

శ్లో॥ సోదరేశయుతేభావే శుభదృష్టే బలాన్వితే। అంశేష్వపిచ సద్యోగే రాజమూలాద్ధనాగమః॥ తా॥ తృతీయాధిపతికుజునితోకూడిశుభదృష్టుడై బలముగలిగిఅంశములయందునుకుజునితోచేరితేజాతకునికి రాజమూలక ధనలాభముకలుగును. ౭

శ్లో॥ జీవార్కరాహుభిర్యుక్తే తృతీయే సతి జన్మని। అండరోగో భవేన్నౄణామేష కేరళనిర్ణయః॥ తా॥ తృతీయమున గురుసూర్యరాహువులున్న నండరోగముగలుగునని కేరళమతము. ౮

శ్లో॥ తృతీయేపుంగ్రహోపేతే పుందృష్టే పురుషోనుజః। స్త్రీగ్రహేణాన్వితేదృష్టే జాయతే తస్యచానుజా॥ తా॥ తృతీయమునపురుషగ్రహములుండినాచూచినాజాతకునికితమ్ములుపుట్టుదురు. స్త్రీగ్రహములుండినాచూచినా చెల్లెండ్రుపుట్టుదురు. ౯

శ్లో॥ భ్రాతృస్థానాధిపేషష్ఠాష్టమవ్యయపసంయుతే। షష్ఠాష్టమవ్యయస్థేవా ధైర్యహీనోభవేన్నరః॥ తా॥ తృతీయాధిపతి ౬-౮-౧౨-రాసులలోనుండినను ఆరాశ్యధిపతులతో కూడినను జాతకునకు ధైర్యములేదు. ౧౦

శ్లో॥ బలాన్వితేతృతీయస్థేభానౌవిక్రమవాన్భవేత్। విలోమచక్రేప్యేవంహి జ్యేష్ఠభ్రాత్రాదినిర్ణయః॥ తా॥ తృతీయమునసూర్యుడుమాత్రముబలవంతుడై తేజాతకుడుపరాక్రమశాలియగును. విలోమమునగా

అపసవ్యచక్రరీత్యాతృతీయమైనలాభభావమునుండి యిదేరీతిగా జ్యేష్ఠభ్రాత్రాదిఫలములను నిర్ణయింపవలసినది. ౧౧

ఇతిగోపాలరత్నాకరే భ్రాతృభావస్సమాప్తః.

అథచతుర్థభావః.

శ్లో॥ స్మరేశే కేంద్రకోణస్థే స్వర్థవా శుక్రసంయుతే । వాహనేశే తథా ధర్మే వాహనాద్యభివృద్ధిమాన్॥ తా॥ సప్తమాధిపతి కేంద్రత్రికోణములయందుండినను శుక్రునితోకూడినను చతుర్థాధిపతి నవమమందున్నను జాతకునికి వాహనాద్యభివృద్ధియోగముగలదు. ౧

శ్లో॥ ధర్మాధిపే వా కర్మేశే వాహనస్థే చ దర్శిని । వాహనాధిపయుక్తే వా వాహనాద్యభివృద్ధిమాన్॥ తా॥ నవమాధిపతిగాని దశమాధిపతిగాని చతుర్థమును చూచినను చతుర్థమందుండినను చతుర్థాధిపతితో కూడినను వాహనాద్యభివృద్ధియోగముగలదు. ౨

శ్లో॥ లగ్నేశే యది వాహనేశ తదధిపే లగ్నే ఽథవా సంస్థితే। ప్రోక్తం వాహనముత్తమం కవిగురూ తద్వచ్చతుర్థస్థితౌ॥ జామిత్రే గురుసోమనందనసుతాయద్వాహనేశేక్షితా । జాతో భాగ్యయుతోశ్వదంతిరథవానాం దోళికాయాం సుఖీ॥ తా॥లగ్నాధిపతిచతుర్థమందును చతుర్థాధిపతిలగ్నమందును ఇట్లుపరివర్తనయోగముగానుండి రేని వాహనయోగము. గురుశుక్రులు చతుర్థమందున్నను ఉత్తమవాహనయోగము. సప్తమమందున్న బుధగురుశుక్రులు చతుర్థాధిపతిచే చూడబడి రేని జాతకుడు అశ్వగజరథాందోళికాదివాహనభాగ్యసుఖయోగముగలవాడగును. ౩

శ్లో॥ వాహనేశే తథా రమ్యే పరమోచ్చంగతే యది । ద్వితీయాధిపసంయుక్తే వాహనం లభతే నరః॥ తా॥ చతుర్థాధిపతి పరమోచ్చభాగయందునుగాని నవమమందుగాని ద్వితీయాధిపతితో నుండె నేని వాహనముగలదు. ౪

శ్లో॥ చంద్రం పశ్యతి భార్గవో యది భవే చ్చంద్రాత్తృతీయే భృగు[illegible] జీవో వాబ[illegible]

...థవాయదికళత్రేశాస్వశస్వద్భవే । స్వేత్రేశేనచధర్మపో గృహపతి ర్వాతద్వదేవస్థితః॥ తా॥ శుక్రుడుచంద్రునిజూచినా చంద్రునికి తృతీయమందుశుక్రుడుండినను శుక్రునికితృతీయమునచంద్రుడుండినను గురుడుగాని శుక్రుడుగాని సప్తమాధిపతి యుక్తుడైనను నవమాధిపతి ద్వితీయాధిప యుక్తుడైనను చతుర్థాధిపతి నవమాధిపతికి తృతీయమందుండినను నవమాధిపతితోకూడినను బలవంతుడయ్యేనేని జాతకుడు పల్లకినెక్కును. అథవా మంచివాహనముకలుగును.   ౫

శ్లో॥ తృతీయేహిబుకేచంద్రేశుభగ్రహయుతేక్షితే । ఉచ్చస్థేధర్మపయుతేతురంగఛత్రసంయుతః॥ తా॥ చంద్రుడుమూడింటగానినాల్గింట గానిశుభగ్రహముతోచేరి శుభగ్రహముచేతచూడబడితే అశ్వవాహన ఛత్రయోగము. చంద్రుడుఉచ్చరాశియందుండిధర్మాధిపతితోకూడినను అశ్వవాహనము ఛత్రయోగముగలదు.   ౬

శ్లో॥ వాహనాధిపతౌతుంగే కారకేణసమన్వితే । త్రికోణలాభకేంద్రస్థేవాహనాద్యభివృద్ధిమాన్॥ తా॥ చతుర్థాధిపతి ఉచ్చుడైనను గురునితోడచేరి ౧-౪-౫-౭-౯-౧౦-౧౧ ఈభావములయందుండినను వాహనాద్యభివృద్ధిగలదు.   ౭

శ్లో॥ వాహనాధిపతౌనీచే కారకేతుబలాన్వితే । కేంద్రత్రికోణలాభస్థేవాహనస్యక్షతిస్సదా॥ తా॥ చతుర్థాధిపతినీచుడై గురుడుబలవంతుడై వారిలోనెవరైనను కేంద్రత్రికోణలాభములయందుండిరేని యెల్లప్పుడును వాహననష్టియగుచునుండును.   ౮

శ్లో॥ బంధ్వేత్రిక్షేత్రస్థితేభావే బహుక్షేత్రాజకోభవేత్ । చతుర్థేశభాగ్యరాజ్యేశౌద్రష్టారౌభూమిదాయకౌ॥ తా॥ చతుర్థమునకుజుడుండినా చతుర్థమును కుజుడుచూచినా బహుభూములను సంపాదించును. నవమదశమాధిపతులు చతుర్థమందుండినా చతుర్థమును చూచినను విస్తారమైనభూమిని సంపాదించును.   ౯

శ్లో॥ చతుర్థేశయుతఃక్రూరశ్చతుర్థేవాభవేద్యది । మాతృకారకపాకేతుమాతృనాశంవినిర్దిశేత్॥ తా॥ పాపగ్రహముచతుర్థాధిపతితో

కానను చతుర్థమందుండినను మాతృకారకునిదశవచ్చినప్పుడు ఆపాప గ్రహభుక్తిలోగాని ఆపాపగ్రహదశయందు మాతృకారకదశయందు కాని మాతృనాశమును జేయును. ౧౦

శ్లో॥ కారకే మాతృరాశిస్థే పతౌ వా కారకాన్వితే । సప్తమాధిప సంయోగే తత్పాకే మాతృనాశనం॥ తా॥ మాతృకారకుడు అనగా పగలు శుక్రుడు రాత్రిచంద్రుడు చతుర్థమందుండినను చతుర్థాధిపతితో కూడి నను సప్తమాధిపదృగ్యోగమువలన వారిదశాకాలములయందు మాతృ నాశముకలుగును. ౧౧

శ్లో॥ చతుర్థసప్తమాధీశౌ షష్ఠాష్టవ్యయసంస్థితౌ। క్రూరగ్రహేణ సంయుక్తౌ మాత్రకృఛ్రప్రదాస్మృతౌ॥ తా॥ చతుర్థసప్తమాధిపతులు వేర్వేరుగా గాని చేరి గాని యథాక్రమముగా గాని షష్ఠాష్టమములయందు క్రూరగ్రహములతో కూడి యుండిన మాత్రకృచ్ఛ్రరోగము నిచ్చెదరు.

శ్లో॥ ధర్మస్థానాధిపే భాగ్యే శుభగ్రహసమన్వితే। వాహనాధిపసం యుక్తే జాతో వాహనసౌఖ్యభాక్॥ తా॥ నవమాధిపతి చతుర్థాధిపతితో కూడి శుభయుక్తుడై నవమమందుండెనేని వాహనసౌఖ్యముగలుగును. ౧౩

శ్లో॥ నిధనేశయుతే భౌమే లాభరాశ్యధిపే సతి। మాతృకారకసం దృష్టే ద్వైమాత్రో భవతి ధ్రువం॥ తా॥ అంగారకుడు లాభాధిపతియై అష్టమాధిపతితో కూడి మాతృకారకునిచేత చూడబడెనేని జాతకుడు ఇద్దరుతల్లులబిడ్డడగును. ౧౪

శ్లో॥ కుజే లాభాధిపే చైవ దివాకరసమన్వితే। రాహుయుక్తే వా దృష్టే జననీ తస్య జారిణీ॥ తా॥ కుజుడు లాభాధిపతియై సూర్యునితో కూడి రాహువుచేత చూడబడినా రాహువుతోడ నుండినా వానితల్లి రంకు లాడియగును. ౧౫

శ్లో॥ హిబుకేశే స్థితే లాభే లాభాధీశసమన్వితే। బంధుభూవాహ నాప్తించ మాతృసౌఖ్యమవాప్నుయాత్॥ తా॥ చతుర్థాధిపతి లాభాధి పతితో కూడి లాభమందుండెనేని బంధువాహన మాతృసౌఖ్యములను జెందును. ౧౬

శ్లో॥ బంధుస్థానాధిపే జీవే శుభక్షేత్రసమన్వితే। బంధువృద్ధిర్భవే న్నౄణామితి కేరళనిర్ణయః॥ తా॥ చతుర్థాధిపతియైనగురుడు శుభ గ్రహరాశియందుండెనేని బంధువృద్ధిగలదు. ౧౭

శ్లో॥ చతుర్థేశయుతే పాపే త్వరిష్టస్థానమాశ్రితే. మూఢబుద్ధిర్భవే జ్జాతః కేరళానామిదంమతం॥ తా॥ చతుర్థాధిపతి పాపగ్రహయుతుడై షష్ఠాష్టమవ్యయములయందుండెనేని జాతకుడు మందబుద్ధియగును. ౧౮

శ్లో॥ జలేశే స్వోచ్చరాశిస్థే సినసేశసమన్వితే। లగ్నాధిపేన సందృష్టే జలక్రమయుతో భవేత్॥ తా॥ చతుర్థాధిప స్వోచ్చమందు అష్టమాధిపతితో కూడి లగ్నాధిపతిచేత చూడబడిన జాతకుడు నీటికష్టము ననుభవించును. ౧౯

శ్లో॥ జాతిస్థానాధిపే లగ్నా నాథస్యోపచయస్థితే। ధర్మకర్మేశ సంయుక్తే జాతిశ్రేష్ఠోంశకేపివా॥ తా॥ చతుర్థాధిపతి లగ్నాధిపతికి ౩-౬-౧౦-౧౧ రాసులలోనుండి ధర్మాధిపతితో గాని కర్మాధిపతితో గాని రాంశ్యంశలయందు యెట్లుగూడినను జాతకుడు జాతిశ్రేష్ఠుడగును. ౨౦

శ్లో॥ పాతాళేశే రాహుయుక్తే పాతాళే మందసంయుతే। తౌర్యస్థా గురుశుక్రాభ్యాం జాతో భూమిగృహే వసేత్॥ తా॥ చతుర్థాధిపతి రాహుయుక్తుడై చతుర్థము శనియుక్తమై చతుర్థతదీశులను గురుశుక్రులు చూచిరేని జాతకుడు పాతాళగృహమున దాగియుండును. ౨౧

ఇతిగోపాలరత్నాకరే చతుర్థభావస్సమాప్తః.

అథ పంచమభావః.

శ్లో॥ దారేశే వ్యయషష్ఠమృత్యుకలితే శత్రుగ్రహాపార్శ్వయో ర్వంధ్యాయోగముశంతి పంచమపతౌ సత్రాధిపేవాతథా॥ పుత్రే శేరిపు శత్రునీచగృహగే ధర్మేణ చ పాపగ్రహైః। పుత్రో నాస్తి సుతేశ్వరే బల యుతే సాప్యవాక్యవో షోభవేత్॥ తా॥ సప్తమాధిపతిగాని పంచమాధిపతిగాని ద్వితీయాధిపతిగాని షష్ఠాష్టమవ్యయములయందుండి వానిపార్శ్వములయందువానిశత్రుగ్రహములుండెనేని గొడ్డుయోగమనబడును.

మఱియు పంచమాధిపతి శత్రు క్షేత్రమందైననునీచ క్షేత్రమందైననుం నవమంబున పాపగ్రహములుండిరేని మఱియొకవంధ్యాయోగము. మఱియు పంచమాధిపతిక్రూరగ్రహయుక్తుడయ్యేనేనిగర్భస్రావదోషము కలుగును.

శ్లో॥ సుతనవమేశ్వరౌ చోభావన్యోన్యమభివీక్షితౌ। వంధ్యాయోగ ఇతిప్రోక్తః కేరళానాంమతేబుధైః॥ తా॥ పంచమాధిపతియును నవమాధిపతియును పరస్పరముగ ఒకని మఱియొకడు చూచిరేని వంధ్యాయోగమని కేరళమతమున విద్వాంసులచే చెప్పబడినది.

శ్లో॥ పుత్రస్థానగతేచసూర్యతనయే సంతాననాశోధ్రువం। భానవేకసుతః కుజేసుతయుగం దృష్టంచనష్టంక్వచిత్। జీవేపుత్రచతుష్టయం గుణయుతం శుక్రేచరాహౌపరైః। కేతౌ స్త్రీసుతనాయకే బలయుజీవేదపత్యంచిరాత్॥ తా॥ పంచమమునశనియున్న సంతానభంగము సూర్యుడున్నయేకపుత్రుండుగలుగును. కుజుడుండెనేని ఇద్దరుకొడుకులు కొంతనష్టం కొంతదృష్టం. గురుడుండెనేని గుణవంతులైన నలువురు కొమాళ్లు గలరు. శుక్రుడుండినన్ల్లె. రాహువుండెనేని ఇతరులవల్ల కేతువుండెనేని స్త్రీసంతానము. పుత్రస్థానాధిపతిబలవంతుడైయుండెనేని పుట్టినబిడ్డలు చిరకాలము జీవింతురు.

శ్లో॥ పుత్రేశే పురుషగ్రహేణసహితే త్వాదౌపుమాన్జాయతే శుక్రేందర్కజ రాహుభిశ్చసహితే స్త్రీజాయతేచాగ్రతః। సౌమ్యేనాథయుతేతుపుత్రజనితః పుత్రీజనిశ్చోభయం జీవశ్చేన్నవమంతుపశ్యతదాపుత్రోద్భవోనిశ్చయాత్॥ తా॥ పంచమాధిపతిపురుషగ్రహములైన రవికుజగురువులతోకూడియుండెనేని ముందుగాపురుషసంతానముకలుగును. శుక్రచంద్రశనిరాహువులతోకూడియుండిన నాదియందు స్త్రీసంతానముకలుగును. బుధుడుచేరితేపురుషసంతానము వెనుకస్త్రీసంతానము అథవా ఉభయసంతానములును కలుగును. గురుడు నవమస్థానమునుచూచితే పుత్రసంతానము నిశ్చయముగకలుగును.

శ్లో॥ పుత్రేశే స్మరసంస్థితే నవమగా శేనాన్వితే కర్కటే। కన్యా రాశి వృషస్థితే శశితమశ్శుక్రేక్షితే వాయుతే। ఆదౌ స్త్రీ పురుషాలయస్థిత ముతేపుం దృష్టయుక్తే పుమాన్। జీవే పంచమగే ధవాతనుగతే పుత్రోభవే చ్ఛ్రేయాత్॥ తా॥ పంచమాధిపతి సప్తమమందున్నను నవమాధిపతి గోకూడినను వృషకర్కటకన్యారాసులయందుండినను మొదటకూతురు పుట్టును. శుక్రచంద్ర రాహువులతో కూడినను వారిచేత చూడబడినను స్త్రీసంతానము కలుగును. పంచమాధిపతి పురుషగ్రహ రాశియందుండి పురుషగ్రహములచే చూడబడి పురుషగ్రహయుక్తుడైనను, గురుడు లగ్న పంచమములయందుండినను తప్పక నే పుత్రసంతానము కలుగును. ౫

శ్లో॥ పుత్రే శేతను పాన్వితే సుతగృహస్థే చంద్రయుక్తేక్షితే। త్వేకః పుత్ర ఉదేశ సౌమ్యసహితే త్వాశుక్రయుక్ కన్యకా॥ పుత్రీ పుత్రయుగం చ దేవగురుణా యుక్తే చ చేత్కేతునా। కన్యైవే వివిధైర్యోని గదితో గోపాలరత్నాకరే॥ తా॥ లగ్నాధిపతితో చేరిన పుత్రస్థానాధిపతి పంచమమందుండి చంద్రునితో కూడినా చూడబడినా ఒకకుమారుండు కలుగును. బుధునితో కూడినా చూడబడినా ఇద్దరుకుమార్లుగలరు. శుక్రునితో కూడినా చూడబడినా కూతురుపుట్టును. గురునితో కూడినా చూడబడినా పుత్రుడు పుత్రికలును కలుగుదురు. కేతువుతో కూడినా చూడబడినా స్త్రీసంతానముగలుగును. ఈ సంగతిము గోపాలరత్నాకరమున చెప్పబడినది. ౬

శ్లో॥ కేంద్రసన్స్వగృహేత్రికోణే సుతపతౌ మిత్రాలయే లాభగే। సౌమ్యైస్సంయుతవీక్షితే చ పురుష స్సంతాన సౌభాగ్యవాన్॥ ధర్మస్థే శుభఖేచరే సుతభవాధావే స్థితే స్ఫోటకం। రాహౌ దశపరిభ్రమో పంచమగే వా తోద్భవా వ్యాధయః॥ తా॥ పంచమాధిపతి కేంద్రములయందుగాని లాభమునగాని స్వక్షేత్రమిత్రక్షేత్రోచ్చములయందుగాని శుభగ్రహములతో కూడియుండినను చూడబడినను సంతానభాగ్యముగలదు. నవమమున శుభగ్రహముండినచో సంతానము గలదు. కుజుడుండినను

స్ఫోటకరోగముగలుగును. రాహువుండెనేని దేశాంతరచారియగును. శనియుండిన వాతరోగముగలుగును. ౭

శ్లో॥ పంచమస్థైరవాచంద్రెలాభస్థానగతేయది। లగ్నేశపంచమాధీశకర్తర్యాం బంధనంభవేత్॥ తా॥ సూర్యుడుగాని చంద్రుడుగాని ౫-౧౧ భావములయందున్న నొకబంధకయోగము. మఱియు లగ్నపంచమాధిపతులలో నెవరికైనను పాపశత్రుగ్రహ మధ్యస్థితివలన కర్తరీయోగముకలిగెనేని మరియొకబంధనయోగము. ౮

శ్లో॥ పంచమేసప్తమేక్రూరే తదీశేశత్రుమందిరే। క్రూరక్షేత్రగతేవాపి కుక్షిహృచ్ఛూలసంభవః॥ తా॥ పంచమమందుగాని సప్తమమందుగాని పాపగ్రహముండి పంచమ సప్తమాధిపతులు క్రూరశత్రుక్షేత్రములయందుండిన జాతకునికికడుపునొప్పియును హృదనొప్పియును గలుగును. ౯

ఇతిగోపాలరత్నాకరే పంచమభావస్వరూపః.

అథశత్రుభావః.

శ్లో॥ షష్ఠస్థానేకుజేరాహౌ బృహద్వృషణతాభవేత్। తౌసప్తమస్థితౌయస్యభార్యాకుసుమరోగిణీ॥ తా॥ ఆరింటకుజరాహువులున్న బుడ్డదిగును. ఏడింటనున్నవానిభార్యకు కుసుమరోగముకలుగును. ౧

శ్లో॥ షష్ఠేశేసప్తమేశేవాధ్వజయుక్తనిరీక్షితే। రక్తకాసోభవేన్నౄణామితి కేరళనిర్ణయః॥ తా॥ షష్ఠాధిపతితోగాని సప్తమాపతితోగాని కేతువుచేరినను వారినిచూచినను రక్తకాసరోగముకగును.

శ్లో॥ షష్ఠేశుభఖగైర్యుక్తే తదీశేనన్నిరీక్షితే। శత్రువృద్ధిర్భవేన్నౄణాంపాపేశత్రువినాశనః॥ తా॥ ఆరింటశుభగ్రహములుండిన చూచినను షష్ఠాధిపతి షష్ఠమందుండినను షష్ఠమును చూచినను శత్రువృద్ధియగును. షష్ఠమున పాపగ్రహములుండినను షష్ఠము పాపదృష్టమైనను శత్రువులనశింతురు.

శ్లో॥ రాహౌషష్ఠగతేతు సర్పజభయం మందేజ్వరైస్తస్కరై। ర్భౌమేచాసన జారుజశ్శశినిచే ద్గండోజలే పాతతః॥ జీవేదీర్ఘరుజో ఙ్గ్ఘేతువిక్రుతి శ్చిత్తస్య పిత్తోద్భవా। శుక్రేదారకలిశ్చతుంగ సహితే నాథేతుతత్ జ్ఞాతిభిః॥ తా॥ షష్ఠమందు రాహువున్న సర్పగండము. శని యున్న జ్వరచోరభయము. కుజుడున్నమూలవ్యాధి. చంద్రుడున్నజల గండము. గురుడున్నదీర్ఘరోగము. బుధుడున్నపిత్తవికారము. శుక్రు డున్నభార్యతోకలహము. షష్ఠాధిపతియుచ్చమందున్న జ్ఞాతిభాహుళ్య మగును. ౪

శ్లో॥ షష్ఠే శేనవమాధిపేనఫణినాయుక్తశవా శేతునా। నీచస్త్రీ నిరతోర్క జేనభవితా శూద్రీరతో వైశ్యజాం॥ సౌమ్యేనై తిచవిప్రజాం గురుభృగు భ్యాం భానునాక్షత్రియాం। ద్యూనే రాహు గురూతథా ధన గతౌచండాలసంసర్గదా॥ తా॥ షష్ఠాధిపతినవమాధిపతితో గానిరాహు కేతువులతో గానిచేరితేనీచస్త్రీసంగమగును. శనితో చేరితే శూద్రస్త్రీ, బుధుడుకూడినవైశ్యస్త్రీ, గురుశుక్రులతో చేరిన బ్రాహ్మణస్త్రీ, సూర్యు నితో చేరిన క్షత్రియస్త్రీ. ద్వితీయసప్తమములయందు గురురాహువులు చేరియున్న చండాలసంపర్కమునిచ్చెదరు. ౫

శ్లో॥ షష్ఠస్థానాధిపేధర్మే పాపగ్రహసమన్వితే। శత్రుభిఃపీడ్యతే జాతః స్వల్పంభాగ్యమవాప్నుయాత్॥ తా॥ షష్ఠాధిపతినవమమందుండి క్రూరగ్రహ యుక్తుడైన వానికి శత్రుబాధ గలదు. భాగ్యము అల్పమై యుండును. ౬

శ్లో॥ కుజార్కిఫణిభిర్యుక్తేషష్ఠే స్యాదండరోగభాక్।గురురాహు వ్యయంలగ్నే యదివాండభవామయః॥ తా॥ షష్ఠమున కుజశనిరాహు వులు చేరియుండినను, లగ్నమునగురురాహువులుచేరియుండినను అండ రోగముకలుగును. ౭

శ్లో॥ షష్ఠాధీశేసప్తమస్థేస్ఫోటకంకుజవీక్షితే। రాహ్వీక్షితేంగ వైకల్యం కేతుయోగేతుకుష్ఠితా॥ తా॥ షష్ఠాధిపతి సప్తమమునసుంతి

కుజునిచేత చూడబడెనేని స్ఫోటకరోగము. రాహువుచేత చూడబడిన సంగవైకల్యము. కేతుసంబంధముకలిగిన కుష్ఠరోగమునుగలుగును. ౮

ఇతిగోపాలరత్నాకరే శత్రుభావస్సమాప్తః.

అథ సప్తమభావః.

శ్లో॥ కళత్రగేహేభూమిసుతేచ రాహౌ భ్రష్టోభవేదన్యకళత్రవేశాత్। గుర్విందుదృష్టేశుభవేద్విశుద్ధిర్యోగేసదాచారరతోహిజాతః॥ తా॥ సప్తమమునకుజరాహువులున్న అన్యకులసంసర్గమువలన స్వజాతిభ్రంశకరమగును. వారిని చంద్రగురువులు చూచిరేని ప్రాయశ్చిత్తమువలన శుద్ధిగలుగును. గురుచంద్రులుశుద్ధులై సప్తమమందుండిరేని మంచిఆచారముగలవాడగును. ౧

శ్లో॥ సప్తమేశయుతేభౌమే రాహుణావనిరీక్షితే। భృగుణాసంయుతేదృష్టే కళత్రం భ్రష్టమాదిశేత్॥ తా॥ సప్తమాధిపతితో కుజరాహువులుచేరి శుక్రునితోకూడినను చూడబడినను జాతకునిభార్య భ్రష్టురాలగును. ౨

శ్లో॥ జామిత్రేగురుచంద్రవీక్షితయుతే రమ్యాభవేదంగనా। మందే నాథకురూపదుష్టవనితా వృద్ధాచపత్నీభవేత్। ఆదిత్యేచ చంద్రజేచ భవేదన్యాంగనాసంగమో। భౌమేనాపిసితేనకామవశగః కాంతాసభోగంలభేత్॥ తా॥ సప్తమమున గురుచంద్రులున్న సొగసైనభార్య గలుగును. శనియున్న కురూపిణియాగు ముసలిది దొరుకును. రవిబుధులున్న పరస్త్రీసంగమొనర్చును. కుజశుక్రులున్న కామవశుడై బహుస్త్రీలనురమించును.

శ్లో॥ దారేశేగురుసంయుతే సుతపయుక్తేచాపి పత్నీద్వయం సంతానప్రదమేవభోగసహితం స్యాద్రాహుమందాన్వితే। భారంద్యావ్యతసూన్వితేఽథయసుదతీసాప్రివాన్వితా తద్వదే। వాన్యాచోభయంగేసితేఫణియుతే ప్రశ్చభామాన్వితే॥ తా॥ సప్తమాధిపతి గురునితో పంచమాధిపతితోను కూడియుండిన రెండుకళత్రములు సంతానభో

కరముతో జీవించును. శనిరాహువులతోకూడియుండినముగ్గురుభార్యలు కలిగి మొదటిదానికి సంతానము కలిగి నష్టమగును. రెండవ దానికి గర్భస్రావమగును. మూడవదానికిని అలాగేఅగును. శుక్రుండుద్విస్వభావరాశియందు కుజ రాహువులతో చేరియుండెనేని ముగ్గురుభార్యలగుదురు. ౪

శ్లో॥ శుక్రేచస్థిర సంస్థితేతురవి సౌమ్యాభ్యాం కళత్రద్వయం। బాధ్యంసంతతిలాభనాశకలితం సంతానయుక్తంపరం। శుక్రేచస్థిరగే ధ్వజేక్షితయుతే సంతానదారక్షతిః। స్యాద్వా వ్యాప్రసుతా ద్వితీయ సుదతీ పుత్ర్యస్త్రితేజ్యేక్షితే॥ తా॥ శుక్రుడు స్థిరరాశియందుండి రవి బుధులతో చేరిన జాతకునికి ఇద్దరుభార్యలుగలుగుదురు. మొదటిభార్యకు సంతానముకలిగినష్టమగును. రెండవదానికిసంతానమువృద్ధిపొందును. అట్టిశుక్రుడు కేతువుచేతకూడినను చూడబడినను సంతానహానికలిగి కళత్రంబునష్టమగును. అట్టిశుక్రునికి గురుదృష్టికలిగెనేని ప్రథమకళత్రమునకు ముగ్గురుపుత్రులు, రెండవకళత్రమునకు ఇద్దరుపుత్రికలునుకలుగుదురు. ౫

శ్లో॥ దారేశస్యయుతస్త్రిపాపకలితే పాపగ్రహేణాన్వితే క్రూరారాత్యంతరగేచనీచభవనే సూర్యాస్తగే వాయది। పుత్రస్థేపిచపాపవీక్షితయుతే లగ్నాధిపే ద్వాదశే। కర్మస్థేబలవత్యథోతమసిచేల్లాభేపి దారద్వయం॥ తా॥ సప్తమాధిపతిపాపగ్రహయుతదృష్టుడై క్రూరశత్రుగ్రహమధ్యంబున ౬-౮-౧౨ భావములయందున్నను, అస్తంగతుడైననునీచస్థుడైనను ద్వికళత్రయోగము. సప్తమాధిపతి నవమమందు పాపయుక్తదృష్టుడై లగ్నాధిపతిద్వాదశగతుడైనను ద్వికళత్రయోగము- రాహువు బలవంతుడై ౧౦-౧౧ భావములయందున్న ద్వికళత్రయోగము. ౬

శ్లో॥ జామిత్రేధనరంధ్రరిప్ఫజలగే భౌమేథవా భార్గవే। పాపైర్దృష్టయుతేచరేచుదిభవే దారద్వయంనిశ్చితం। శుక్రేజీవసమన్వితేద్వయమథో వారేశలగ్నస్థితౌ। పూర్వాశ్యామలదీర్ఘతుంగలతనుః కజ్జాసురూపోత్తరా॥ తా॥ కుజుండు ౨-౮-౭-౪ భావరాసులయందున్నను, శుక్రుండు

చరరాశియందుపాపగ్రహయుక్తదృష్టుండైనను, కళత్రద్వయమగును. అట్టిశుక్రుండు గురుయుక్తుడై సప్తమాధిపతిలగ్నముననుండెనేని మొదటి భార్యపొట్టిగానైనను నల్లని స్థూలదేహముగలది. రెండవ భార్యసుందరియైన పొట్టిదిగలుగును. ౭

శ్లో॥ తుంగేస్మరే శేస్మరగేశుభగ్రహే తౌశుక్రయుక్తౌయదిశుక్రదృష్టౌ।భార్యాస్త్వనేకా అథశుక్రమందరాహ్వన్వితత్వేఖలునీచకామః॥ తా॥ సప్తమాధిపతిఉచ్చంగతుడై సప్తమమునశుభగ్రహముండివారిని శుక్రుండుచూచినను వారితోశుక్రుండుచేరినను అనేకభార్యలు గలుగుదురు. వారికి శనిరాహువులసంబంధమును గలిగెనేని కామవృత్తినీచమైయుండును. ౮

శ్లో॥ కళత్రేశఃకుటుంబేశోయావద్గ్రహసమన్వితః। శుక్రశ్చతేషు వీర్యాఢ్య సంఖ్యాకం తత్కళత్రకం॥ తా॥ ద్వితీయ సప్తమాధిపతులతోనుశుక్రునితోను ఎన్ని గ్రహములుకూడియుండెదరో వారిలోబలవంతులెందరో జాతకునికి అన్నికళత్రములుగలుగును. ౯

శ్లో॥ దారేశ్వరేవాథకుటుంబనాథేపాపాన్వితేపాపనిరీక్షితేవా। యద్రాశిగస్తత్పతివీర్యహీనౌజాతస్తుభార్యాంతరమేతినూనం॥ తా॥ సప్తమాధిపతిగాని ద్వితీయాధిపతిగాని పాపగ్రహయుక్తుడై పాపగ్రహదృష్టుడై ఏరాశియందుండునో ఆరాశికధిపతిబలహీనుడయ్యెనేని జాతకుడుతప్పకనే మరియొకభార్యనుపెండ్లియాడును. ౧౦

శ్లో॥ చతుర్థేత్వేకఖేటాఢ్యే దారేశే రాహుసంయుతే। పాపగ్రహేణసందృష్టే జారయోగోనసంశయః॥ తా॥ చతుర్థమునవొకగ్రహంబును, సప్తమాధిపతి రాహుయుక్తుడై పాపగ్రహముచేత చూడబడుటయునుగలజాతకుడు వ్యభిచారియగును. ౧౧

శ్లో॥ కుటుంబకర్మేశ్వరదారనాథైస్సమన్వితైర్జారముదాహరంతి। లగ్నాధిపేపాపయుతేచదృష్టేజాతఃపరస్త్రీషురతఃకువత్మా

తా॥ ౨-౧౦-౭ భావముల అధిపతులుచేరియున్నజారయోగములగ్నాధి

పతి పాపునితో చేరినను పాపునిచేత చూడబడినను జాతకుడు పరస్త్రీ
లను చేరి చేదుమార్గుడగును. ౧౨

శ్లో॥ దారేశ్వరే మందమహీజగేహే శన్యారయుక్తే క్షణతస్తు జారః। దారాధిపే వారకుటుంబగే వా భౌమేన దృష్టే యది జారదారః॥ తా॥ సప్తమాధిపతి మేషవృశ్చికమకరకుంభములయందుండి కుజశనియుక్తుడైనను కుజశనిదృష్టుడైనను జారయోగము. సప్తమాధిపతి ద్వితీయసప్తమముల యందు కుజదృష్టుండయ్యేనేని వానిభార్య జారిణియగును. ౧౩

శ్లో॥ కుజక్షేత్రగతే శుక్రే శుక్రక్షేత్రగతే కుజే। వేశ్యా వా జారిణీ తస్య భార్యా భవతి నిశ్చితం॥ తా॥ శుక్రుడు కుజషడ్వర్గయందును కుజుడు శుక్రషడ్వర్గయందును ఉండెనేని వానిభార్య లంజగాని రంకులాడిగాని అగుననుట నిస్సందేహము. ౧౪

శ్లో॥ మందక్షేత్రే శుక్రభౌమౌ శనిసంయుతవీక్షితౌ। వేశ్యా వా జారిణీ వాపి భార్యా తస్య భవిష్యతి॥ తా॥ శుక్రకుజులు మకరకుంభముల యందుండి శనిచేత చూడబడినా కూడినా వానిభార్య వ్యభిచారిణిగాని బోగుమదిగాని అగును. ౧౫

శ్లో॥ సప్తమస్థానగే రాహౌ కరోతి విధవారతిం। కుజే దాసీరతిం కామే శనౌ క్రూరోక్తజం ఫలం॥ తా॥ సప్తమమున రాహువుండిన విధవా సంగమును జేయును, కుజుడు గాని శని గాని యుండిన దాసీసంగము జేయును.

శ్లో॥ దేహషష్ఠాధిపౌ యస్య భౌమార్కి-స్థానసంస్థితౌ। స్వజాతావన్యదారేషు సురతం కురుతే నరః॥ తా॥ లగ్నషష్ఠాధిపతులు చేరి కుజ శని క్షేత్రంబులయందుండిన జాతకుడు స్వజాతిపరస్త్రీని చెరుచును. ౧౭

శ్లో॥ శుక్రే కేతురాహుణా యుక్తే వస్త్రసంక్షాళికాం యభేత్। బుధేన వైశ్యాం గురుణా విప్రాం భౌమేన బాహుజాం॥ తా॥ శుక్రుడు రాహువుతో చేరితే బట్టలుతికే దానిని, బుధునితో కూడిన వైశ్యస్త్రీని, గురువుతో చేరితేనేని బ్రాహ్మణస్త్రీని, కుజునితో చేరినేని క్షత్రియస్త్రీని రమించును. ౧౮

శ్లో॥ శుక్రక్షేత్రే రవౌ రాహౌ సప్తమే విధవాం లభేత్। మదనే భానుసంయుక్తే వంధ్యాం స్థూలాం సచంద్రకే॥ తా॥ సూర్యుడు రాహువుతో

చేరి సప్తమంబైన వృషభమందు గాని తులయందు గాని దుర్బలుడై యుండెనేని విధవను జెందును. సప్తమమున సూర్యుడున్న గొడ్రాలిని జెందును. చంద్రుడును చేరియున్న బజ్జదానిని జెందును. ౧౯

శ్లో॥ దేవేజ్యదైత్యేజ్యఫణీంద్రయోగే ద్విజాంగనావేతి విహీనభర్తృకాం। శుక్రాలయే తు స్మరభే బుధశ్చేద్గర్భాన్వితా స్త్రీరతిమేతి జాతః॥
తా॥ గురుశుక్రరాహువులు చేరితే బాపినముండను, శుక్రక్షేత్రమైన సప్తమమున బుధుడున్న గర్భిణిని చెరుచును. ౨౦

శ్లో॥ కర్మేశ్వరే రాహుయుతే కుజక్షేత్రే భానోస్సుతే శుక్రగృహస్థితే వా। శుక్రాసితౌ సంయుతవీక్షితౌ వా పరస్పరం చాధమకామకర్మ॥
తా॥ దశమాధిపతి రాహువుతో కూడి మేషవృశ్చికములయందు ఉన్నను, శని వృషభతులలయందుండినను, శనిశుక్రులు చేరియుండినను, అసహ్యమైన నీచరతి గలుగును. ౨౧

శ్లో॥ ఉన్నతస్తనీ సప్తమగతే మాన్వితే త్వల్పస్తనీ కేతుయుతే బుధేన। అల్పా కుజార్కేణ శుభేన తుంగస్తనీ కుజేనాపచదక్షిణాధికా॥ తా॥ సప్తమాధిపతి రాహుయుక్తుడైన జాతకుని స్త్రీ కుచములు గొప్పవి. కేతువలన చిన్నవి. బుధునివలన సమమైనవి. సూర్యయుక్తుడైన స్వల్పములు. శుభగ్రహయుక్తుడైన పొడుగైన గట్టివి. కుజయుక్తుడైన కుడిపక్కది కొంచము గొప్పగానుండును. ౨౨

శ్లో॥ కామేశే జలరాశిస్థే శుక్రే వా చంద్రవీక్షితే। పాపగ్రహైశ్చ సందృష్టే రోమశం స్మరమందిరం॥ తా॥ సప్తమాధిపతి గాని శుక్రుడు గాని జలరాసులయందుండి చంద్రునిచేత గాని పాపగ్రహములచేత గాని చూడబడితే జాతకాను భార్యకామగృహము లోమమయమగును. ౨౩

శ్లో॥ దారేశే కుజసూర్యార్కిభవనస్థే కలాన్వితే। అల్పరోమాల్పగుహ్యా స్యాద్దౌర్గంధ్యం చాన్యగే సమం॥ తా॥ సప్తమాధిపతి కుజసూర్యశనుల క్షేత్రములయందు క్రూరయుక్తుడై యుండెనేని స్వల్పరోమాల్పగుహ్యము దుర్గంధయుక్తమగును. ఇతరమైన బుధశుక్ర క్షేత్రములయందు సప్తమాధిపతి క్రూరయుక్తుడైన సమగుహ్యమగును. ౨౪

శ్లో॥ సప్తమేపాపసంయుక్తే ద్వితీయే శేరిపుస్థితే. అన్యక్షేత్రేచతు ర్థేశేపరస్త్రీభిఃజీవతి॥ తా॥ సప్తమమున పాపగ్రహంబును ద్వితీయాధిపతి శత్రుక్షేత్రమందుండి చతుర్థాధిపతి యన్యక్షేత్రమందుండిన జాతకుఁడు ఇతరస్త్రీలవల్ల జీవించును. ౨౫

శ్లో॥ గురుశుక్రసప్తమే శేయుతేక్షితే। గురుశుక్రగృహేవా విశేషసురతం లభేత్॥ తా॥ సప్తమాధిపతి గురుశుక్రక్షేత్రముల యందు గురుశుక్రులతో కూడినను చూడబడినను విశేషమైనరతిసౌఖ్యము కలదు. ౨౬

శ్లో॥ దారేశే కుజసందృష్టే రవిచంద్రయుతేపివా। రతిస్స్యాచ్ఛనియుతే రతిరల్పాభవిష్యతి॥ తా॥ కుజదృష్టుఁడైన సప్తమాధిపతి సూర్య చంద్రులతో చేరితే మధ్యరతియును శనితో కూడితే స్వల్పరతియును కలుగును. ౨౭

శ్లో॥ స్మరే శేఫణిసందృష్టే రతిహీనోద్భవేజేనవా। ద్వితీయేశయుతే క్రూరేజామిత్రేమాంసభోజనః॥ తా॥ సప్తమాధిపతికి రాహుకేతుసంబంధము కలిగినేని రతిశక్తి-వ. ద్వితీయాధిపతి క్రూరునితో కూడి సప్తమమందుండిన మాంసభోజనము కలుగును. ౨౮

శ్లో॥ దారేశస్వగేహయుతే త్రికోణక్షేత్రాధిపసంయుతే। శుభగ్రహేణ సందృష్టే గుడక్షీరాధిభోజనః॥ తా॥ సప్తమాధిపతి తానున్న రాశ్యాధిపతితో కూడి శుభగ్రహము చేత చూడబడెనేని జాతకుఁడు బెల్లము పాలు మొదలైన మంచి ఆహారము గలవాఁడగును. ౨౯

శ్లో॥ సప్తమాధిపతౌ కేంద్రే గురుశుక్రయుతేక్షితే। దీర్ఘాయుష్యనృపతుల్యస్స్యాద్ధర్మజ్ఞానపరోనరః॥ తా॥ సప్తమాధిపతి కేంద్రమందుండి గురుశుక్రుల చేత చూడబడినను వారితో కూడినను దీర్ఘాయుష్మంతుడును రాజువంటివాఁడును ధర్మజ్ఞానపరుండును నగును. ౩౦

ఇతి గోపాలరత్నాకరె సప్తమభావస్సమాప్తః.

అథాష్టమభావః.

శ్లో॥ ద్వాత్రింశత్పూర్వమల్పాయు ర్మధ్యమాయు స్తతః పరం। సప్తత్యాః పరతః పూర్ణం వదేదిత్యాహ కేరళః॥ తా॥ ౩౨ సంవత్సరములకు తక్కువైన ఆయుర్దాయము అల్పమనియును. ౩౩ కి ఎక్కువైన ఆయుర్దాయము మధ్యమమనియును, ౭౦ కి పైబడిన ఆయుర్దాయము పూర్ణమనియును, కేరళముని చెప్పినాడు. ౧

శ్లో॥ లగ్నేశస్యార్కవిర్నిసర్గరిపుతామేత్యల్పమాయుస్సమే। శత్రుత్వేపి సుహృత్త్వకే నిగదితం చాయు స్తథా మధ్యమం। తత్కాలేపి నిసర్గతశ్చ సుహృది స్యాత్పూర్ణమాయూరవా। లగ్నేశార్క సుహృత్త్వవీర్యవశతో జాతస్య చాయుర్వదేత్॥ తా॥ లగ్నాధిపతికి సూర్యుడు నైసర్గిక శత్రువైనను అల్పాయుర్యోగము. లగ్నేశసూర్యులకు తాత్కాలిక నైసర్గికములలో నొకరీతిని శత్రుత్వము మరియొకరీతిని మిత్రత్వము గలిగినను, లేక నైసర్గికసమత్వమైనను మధ్యాయుర్యోగము. లగ్నేశునికి సూర్యుండుభయవిధములచేతను అధిమిత్రుడై యుండిన పూర్ణాయుర్యోగము. ఇట్లు లగ్నేశసూర్యుల మిత్రశత్రుత్వముల బలతారతమ్యానుసారముగ ఆయుర్యోగమును నిర్ణయింపవలసినది. ౨

శ్లో॥ క్రూరాష్షష్ఠగతా స్తృతీయభవనే లాభేచ యస్యస్థితా। దీర్ఘాయుర్మ్మనయో వదంతి సతతం జాతస్య సౌఖ్యాధికం॥ లగ్నేశే బలశాలిని స్వగృహగే కేంద్రేథవా సంస్థితే। పూర్ణాయుస్సుగుణాధికత్వమపిచ ఖ్యాతిం వదేత్పూజ్యతాం॥ తా॥ క్రూరగ్రహములు తృతీయషష్ఠలాభములయందుండిరేని పూర్ణాయుర్యోగంబును సౌఖ్యంబునుగలదు. లగ్నాధిపతి బలవంతుడై స్వక్షేత్రమందుగాని కేంద్రమందుగాని దోషములేకనుండెనేని పూర్ణాయుర్యోగంబును గుణాధిక్యంబును కీర్తియునుగలదని చెప్పవలసినది. ౩

శ్లో॥ ఆయుస్థ్సానగతేథవా రవిసుతే రంధ్రాధిపే స్వోచ్చగే। స్వక్షేత్రే బలసంయుతే నిగదితం దీర్ఘాయురేవాధికం। రాహుశ్చక్రిషడాయగశ్శుభయుతః క్షేత్రైశ్శుభైర్వీక్షితః। పూర్ణాయుస్సుతదారసౌఖ్యసహితం

జాతస్యదద్యాద్ధృవం॥ తా॥ అష్టమమున శనియున్న దీర్ఘాయుర్యోగము. అష్టమాధిపః ఉచ్చుడైనను స్వక్షేత్రమున బలవంతుడైనను దీర్ఘాయు ర్యోగము. రాహువు ౩-౬-౧౧ భావములయందుండి శుభగ్రహయుత దృష్టుడైనను పూర్ణాయుః పత్నీపుత్రసౌఖ్యము నిచ్చును. ౪

శ్లో॥ కేంద్రస్థే సహజాధిపేష్టమపతౌ మధ్యాయుషో నిశ్చయస్తుంగస్థే సహజేశ్వరే నిగదితః షష్ట్యబ్దజీవీనరః। షష్ఠద్వాదశసంస్థితే నిధనపే తద్భావనాథేష్టమే। పూర్ణాయుర్గురుశుక్రసోమతనయైః కేంద్రత్రికోణస్థితైః॥ తా॥ తృతీయాష్టమాధిపతులు కేంద్రగతులైన మధ్యాయు ర్యోగము. తృతీయాధిపతి ఉచ్చస్థుడైన ౬౧ సంవత్సరములు ఆయుష్యము. అష్టమాధిపతి షష్ఠద్వాదశములయందుండి వానియున్నట్టి రాశ్యధిపతి అష్టమమందుండినను, బుధగురుశుక్రులు కేంద్రత్రికోణములయందుండి నను పూర్ణాయుర్యోగము. ౫

శ్లో॥ లగ్నేశే యది కేంద్రగే గురుయుతే శుక్రేణ వాపీక్షితే దీర్ఘాయుః ప్రవదంతి సర్వమునయో జాతస్య సౌఖ్యం ధన॥ రంధ్రేశే సశుభగ్రహే శుభగృహే కేంద్రత్రికోణాలయే। పూర్ణాయుః గదితం పురాణమునిభి ర్జాతస్య విద్యాసుఖం॥ తా॥ లగ్నాధిపతి కేంద్రమందుండి గురువుచేత కాని శుక్రుని చేతగాని చూడబడినను వారితో కూడియుండినను దీర్ఘా యుర్యోగము. అష్టమాధిపతి శుభగ్రహయుక్తుడై శుభక్షేత్రమందైనను కేంద్రత్రికోణములయందైనను ఉండిన జాతకునికి పూర్ణాయుర్దాయ మును విద్యయును సుఖమును కలుగును. ౬

శ్లో॥ స్వోచ్చే వా స్వగృహే స్వమిత్రభవనే భానోస్సుతే సంయుతే। దీర్ఘాయుర్మునయో వదంతి మునయః పూర్ణం సదా తృత్వకం। జీవో వా భృగు నందనో బలయుతః స్వే కేంద్రగశ్చాయుషః। పూర్ణత్వం శుభకర్మ ధర్మ కలితం జాతస్య శాస్త్రోదితం॥ తా॥ శని స్వక్షేత్ర మిత్రక్షేత్రోచ్చ ములయందు బలాధికుడై యుండెనేని పూర్ణాయుర్యోగము. గురు శుక్రులు శుభులై కేంద్రమందుండినను పూర్ణాయుర్యోగంబును శుభ ధర్మకర్మంబులును ఘటించును. ౭

శ్లో॥ లగ్నేశాష్టమనాథకర్మపతయస్సౌశ్చవీర్యాన్వితాః కేంద్రే లాభగృహే త్రికోణభవనే పూర్ణాయుషః ప్రాపకాః। శుక్రే జ్యేందుసుతాస్తృతీయభవనేలాభేచవిత్తాలయే। విద్యాత్పూర్ణాయుదిమస్యమాయురుదితంజాతస్య గార్గాదిభిః॥ తా॥ లగ్నాధిపతి అష్టమాధిపతి దశమాధిపతి శని ఈవలుగురును ఎవ్వైనను కేంద్రత్రికోణలాభములయందుండినేని పూర్ణాయుర్యోగము. మఱియు బుధగురుశుక్రులు ఎవ్వైనను ౭-౩-౧౧ ములయందుండినేని పూర్ణాయుర్యోగమని గార్గ్యాదిమునిప్రోక్తము. ౮

శ్లో॥ శుక్రోవాసురపూజ్యోవా కేంద్రేత్వేకస్థితో యది। పంచాశద్వర్షమాయుస్స్యాదుభౌచేచ్ఛతవత్సరః॥ తా॥ గురుశుక్రులలో నొక్కఁడు కేంద్రమందుండిన ౫౦ ఏండ్లు, ఇరువురుండిన ౧౦౦ ఏండ్లాయుష్యము. ౯

శ్లో॥ లగ్నాధీశ్వరరంధ్రపౌయదినీచౌ నైవ్యంతథాదుర్బలౌ స్వల్పాయుస్సమఖేటరాశికలితావాయుశ్చషట్షష్టికం। ధర్మాధీశ్వరకర్మపౌతనుగతౌపూర్ణాయురిత్యుచ్యతే। యుక్తౌభాగ్యసుతేశ్వరౌ గురుయుతౌదృష్టౌశతాయుర్భవేత్॥ తా॥ లగ్నాష్టమాధిపతులు నీచులైననుదుర్బలులైననుఅల్పాయుర్యోగము, వారుసమగ్రహరాశియందు సమబలులైయుండిన ౬౬ సంవత్సరములాయుష్యము, ధర్మకర్మాధిపతులు బలాధికులై లగ్నమందుండినేని పూర్ణాయుర్యోగము, లగ్నపంచమాధిపతులిరువురును గురువుచేతచూడబడినను కూడియుండినను శతవత్సరాయుష్యము. ౧౦

శ్లో॥ చంద్రేతుంగసుహృత్త్రికోణభవనే శుక్రేజ్యయుక్తేక్షితే। పూర్ణాయుర్గురుశుక్రలగ్నపతిభిస్స్వోచ్చేతుసౌమ్యేక్షితైః॥ లగ్నేశోదశమేట్చలగ్నసుతకామస్థాశ్చరాజస్థితాః। పుత్రాధీశ్వరవీక్షితాయదిభవేత్పూర్ణాయుషస్సంభవః॥ తా॥ చంద్రుడు ఉచ్చమిత్ర మూలత్రికోణస్థానములయందుండి గురుశుక్రులచే చూడబడిన పూర్ణాయుర్యోగము. గురుశుక్రలగ్నాధిపతులు ఉచ్చులై శుభగ్రహవీక్షితులైనను

పూర్ణాయుర్యోగము. లగ్నాధిపతిలగ్నమునను, దశమాధిపతిదశమమునను, పరివర్తనముగానైనను, ఇద్దరుచేరియైనను, పంచమాధిపతి చూడబడెనేని పూర్ణాయుర్యోగము. ౧౧

శ్లో॥ లగ్నేశే శశిసంయుతే శుభఖగైర్దృష్టే చరేంద్రాధిపే। వీర్యాఢ్యే గురుసంయుతే నవమనాథే నాన్వితే వీక్షితే॥ లగ్నస్థే సురపూజితే దశమనాథే నాన్వితే వీక్షితే। పూర్ణాయుః పురుషస్య శాస్త్రకథితం వీర్యానుసారం భవేత్॥ తా॥ లగ్నాధిపతిచంద్రునితో గూడి శుభగ్రహములచేత చూడబడినను, అష్టమాధిపతిబలాధికుడై గురువుతో కూడి నవమాధిపతి దృగ్యోగముకలిగినను, గురుండు లగ్నగతుండై దశమాధిపతిచేత చూడబడినను, కూడినను, గ్రహబలానుసారముగ పూర్ణాయుర్యోగము అబ్దతారతమ్యముకలిగియుండును. ౧౨

శ్లో॥ భాగ్యేశే తనునాయకేక్షితయుతే జీవేక్షితే పుత్రపే। కర్మేశే యదితుంగకేంద్రభవనే మాన్దే శుభైర్నాన్వితే॥ మానేశే సుతనాథవీక్షితయుతే లాభేశనామిత్రగ। రంధ్రేశేపి చ కేంద్రగే జనిమతాం మధ్యాయురుక్తం బుధైః॥ తా॥ లగ్నవవమాధిపతులు చేరినను, పంచమాధిపతిని గురుడుచూచినను, దశమాధిపతి ఉచ్ఛకేంద్రమునందుండినను, దశమమున శుభగ్రహముండినను, పంచమదశమాధిపతులు సంబంధించినను శని లాభమిత్రక్షేత్రములయందుండినను, అష్టమాధిపతికేంద్రమందుండినను, మధ్యాయుర్యోగమగును. ౧౩

శ్లో॥ మందే భాగ్యగతే చ మిత్రభవనే జీవేక్షితే మధ్యమం। లగ్నస్థే సహజాధిపేష్టమపతౌ భాగ్యేశదృష్టేపి వా। ధర్మే లగ్నపతౌ తనౌ సుతపతౌ వాయుస్తథా మధ్యమం। రాజ్యేశే సుతగే శశాంకరబలే భాగ్యేసుతే శేభవేత్॥ తా॥ శని నవమమిత్రక్షేత్రములయందుండి గురువీక్షితుండైనను, తృతీయాష్టమాధిపతులు లగ్నమందుండి నవమాధిపతి వీక్షితులైనను, లగ్నాధిపతిభాగ్యమందును పంచమాధిపతిలగ్నమందును ఇట్లుండినను చంద్రుడు బలవంతుడై రాజ్యపంచమాధిపతులు క్రమముగా పంచమభాగ్యములయందుండినను మధ్యాయుర్యోగము. ౧౪

శ్లో॥ ధర్మేశే శతనుపాన్వితేవ గురుదృష్టిస్స్యుశ్శతం వత్సరా। స్త్వాయుక్తౌ యదిలగ్నగౌ సుతపదృష్టౌ పూర్ణమాయుర్భవేత్। ధర్మేశే గురుసంయుతేసుతపతౌ క్రూరైరయుక్తేక్షితే। పూర్ణాయుః పురుషస్య భాగవమతేనేదిష్టముక్తంబుధైః॥ తా॥ లగ్ననవమాధిపతులు కూడి గురువుచేతచూడబడిననూరేండ్లుబ్రదుకును. వారు లగ్నమునందుండి పంచమాధిపతివీక్షితులైనను, నవమాధిపతి గురుదృష్టుడై పుత్రస్థానాధిపతికి పాపగ్రహదృక్సంబంధములేకపోయినను, పూర్ణాయుర్యోగము. ౧౫

శ్లో॥ లగ్నేశేన్వయరంధ్రనాథసహితే రంధ్రేతృతీయాధిపే। పాపైరన్వితవీక్షితేల్పముదితం రంధ్రేశ దేహేశ్వరౌ॥ సంయుక్తౌ గురుణాత్వవీక్షితయుతౌ రిప్ఫారిగే లగ్నపే। చంద్రేద్వాదశషష్ఠమృత్యుకలితే చాల్పాయురుక్తంబుధైః॥ తా॥ లగ్నాధిపతి ద్వాదశాష్టమాధిపతులతో కూడినను, తృతీయాధిపతి అష్టమమున పాపగ్రహదృష్టుడైనను, లగ్నాష్టమాధిపతులు గురుదృష్టి సంబంధములేక నుండినను, లగ్నాధిపతి షష్ఠద్వాదశములయందుండినను, చంద్రుడు షష్ఠాష్టమద్వాదశములయందుండినను, అల్పాయుర్యోగము. ౧౬

శ్లో॥ పుత్రేశేహిబుకాధిపే దశమగే క్రూరగ్రహైర్వీక్షితే। చాల్పాయుర్బలహీనలగ్నపయుతే కేంద్రత్రికోణేగురౌ॥ మధ్యాయుశ్చతురష్టపే శుభఖగే జీవేక్షితే వాభవే। పూర్ణాయుస్సహు శాస్త్రసమ్మతమిదం గోపాలరత్నాకరే॥ తా॥ చతుర్థపంచమాధిపతులు క్రూరగ్రహయుక్తులై దశమమందుండిననల్పాయుర్యోగము. లగ్నాధిపతి బలహీనుడైనను గురునితోగూడి కేంద్రత్రికోణములయందుండిన మధ్యాయుర్యోగము. చతుర్థాష్టమములయందు శుభగ్రహములుండి గురునిచే చూడబడిరేని పూర్ణాయుర్యోగము. ౧౭

శ్లో॥ క్రూరే రిప్ఫాష్టమస్థే వ్యథశనిధనేశౌ స పాపౌ చదృష్టౌ। ర్వీరిణ్యశుభేబలేన రహితే లగ్నాధిపో వాల్పకం॥ నిర్వీర్యాతనుమధ్యపౌ బలఖగా లగ్నేపివా సప్తమే। చాల్పాయుర్గదితం పురాణమునిభిర్భృగ్వాదిభిర్జాతకే॥ తా॥ పాపగ్రహములు ద్వాదశాష్టమములయం

ను౦డినను, శత్య్రష్టమాధిపతులు చేరి పాపదృష్టులైనను, లగ్నాధిపతిబల హీనుడై పాపగ్రహము చతుర్థమున నుండి వారికి శుభదృష్టిలేకనుండినను లగ్నాష్టమాధిపతులు బలరహితులై క్రూరగ్రహము లందరును లగ్న సప్తమములయందే చేటనుండినను అల్పాయుర్యోగము.   ౧౭

శ్లో॥ జీవే కేంద్రగతేపి చోచ్చకలితే వష్ష్ఠేష్టమేద్వాదశే । సర్వారిష్టనివారణం నిగదితం కేంద్రేచ లగ్నేశ్వరే॥ చేద్విద్యేంశమన్వితే తథ గురౌ శుక్రేబుధే వాతథా । కేంద్రే వాప్యథ కోణగే నిగదితం చాయుశ్చిరం పండితైః॥ తా॥ బృహస్పతి ఉచ్ఛుడైనను కేంద్రగతుడైనను షష్ఠాష్టమ ద్వాదశములయందుండినను, అరిష్ట పరిహారమగును. లగ్నాధిపతి బలవంతుడై కేంద్రమందుండినను బాలారిష్టపరిహారము. గురుబుధశుక్రులు కేంద్రత్రికోణములయందుండిరేని సర్వారిష్టనివారణమై చిరాయువు గలుగును.   ౧౮

శ్లో॥ లగ్నే దేవగురౌ బలిన్యపియదా జాతస్య సర్వాపదోనశ్యంత్యేవహి దుష్టఖేటకలితా రిష్టం తథా శామ్యతి । రాహుర్వాత్రియగోకుళీర హరికీటగ్రాహ రాశిస్థిత । స్సర్వారిష్టనివారణం ప్రకురుతే జాతశ్చిరాయుర్భవేత్॥ తా॥ లగ్నమున బృహస్పతి బలాధికుడై నిర్దుష్టుడుగానుండినను, రాహువు మేషవృషభకర్కాటక సింహవృశ్చిక మకరములయందు శుభుడై యుండినను, ఇతర గ్రహములవల్ల కలుగవలసిన సర్వారిష్టములను పరిహరించెదరు. జాతకునికి ఆయుర్వృద్ధి కలుగును.   ౨౦

శ్లో॥ చంద్రాద్యనిష్టశాంతిస్స్యాత్కేంద్రే చేద్గురుభార్గవౌ । అనిష్టగ్రహగశ్చంద్రో గురుదృష్టోనదోషకృత్॥ తా॥ కేంద్రమున గురుశుక్రు లుండిరేని చంద్రాదిగ్రహముల అనిష్టము పరిహృతమగును. చంద్రుడు దుష్టస్థానమందుండినను గురుదృష్టి కలిగెనేనిదోషము లేదు.   ౨౧

శ్లో॥ దుష్టస్థానగతేచంద్రే శుక్లపక్షేతు రాత్రిషు । కృష్ణపక్షే దివా జన్మస్థానదోషో నవిద్యతే॥ తా॥ చంద్రుడు దుష్టస్థానములయందుండె నేని శుక్లపక్షమున రాత్రిపుట్టినవారికిని, కృష్ణపక్షమున పగలు పుట్టినవారికిని చంద్రస్థానదోషము లేదు.   ౨౨

శ్లో॥ లగ్నాధిపోష్టమేశో వా శనిశ్చేచ్ఛుభసంయుతః। పూర్ణాయుః కథితం స్త్ర్యాణాం జ్యోతిశ్శాస్త్రవిశారదైః॥ తా॥ శనికి లగ్నాధిపత్యముగాని అష్టమాధిపత్యముగాని కలిగి శుభయోగము కలిగెనేని పూర్ణాయుర్యోగమగును. ౭౩

శ్లో॥ ఆయుస్థానగతే భౌమే లగ్నస్థే యది భాస్కరే। నృపతుల్యసుఖో జాతో దీర్ఘాయుష్మాన్ భవిష్యతి॥ తా॥ లగ్నమందు సూర్యుండును, అష్టమమందంగారకుండును ఉండెనేని రాజయోగంబును దీర్ఘాయుష్యంబును గలుగును. ౭౪

